


# ఉప వేదాంగాలు

## దర్శన, భాష్య, బ్రహ్మ సూత్రాలు

# బ్రహ్మ సూత్రార్ధ సంగ్రహము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050019208

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

**S**ai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.

రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖



మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఓమ్.

పరబ్రహ్మణే నమః.

భగవద్బాదరాయణ మహర్షి ప్రణీత

శ్రీమచ్ఛారీరక మీమాంసాశాస్త్రంబునకు

శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శంకర భగవత్పాద

విరచిత భాష్యానుసారంబుగ

సకల ముముక్షు జనానంద కరంబగు నటుల

రాయబహదర్ శ్రీమద్వల్లూరి జగన్నాధరావుపంతులు,

ఫెల్లో ఆఫ్ ది యూనివెర్సిటి ఆఫ్ మద్రాసుగారిచే

రచియింపఁబడిన

అధికరణార్థ కందమాలా సహిత

# బ్రహ్మసూత్రార్థ సంగ్రహము

విశాఖపట్టణ స్థిత

శ్రీ శారదాముకుట ముద్రాక్షరశాలయందు

ముద్రింపింపఁ బడియె.

౧౮౯౪ సంవత్సరము నవంబరు నెల.



VIZAGAPATAM:
Printed by A. VENKATAREDDI, at the S. S. M. Press.

ఓమ్.

# ఉపోద్ఘాతము.

శా॥ శ్రీమాయాశ్రయుఁడై చరాచర జగత్సృష్టి స్థితి ధ్వంస లీ।
లామాత్రంబునఁ జేయు నెవ్వఁడు మహాశక్తిజ్ఞతల్ మీర ఋ।
క్సామాథర్వ యజుశ్శ్రుతుల్ సులభనిశ్వాసంబు లెవ్వాని కా।
భూమానందమయు న్నిరామయుని నేముక్త్యర్థినై కొల్చెదన్॥

మున్ను నాచే రచియింపఁబడిన శ్రీమదాంధ్రశారీరకమున కిది యనుబంధము. అందు బ్రహ్మసూత్రముల కద్వైతమతానుసారముగఁ దేటతెలుగున వ్యాఖ్య యొనర్చితి. ఇపుడు తత్సారమును సంగ్రహించి సూత్రార్థ కందమాలా సహితముగ ముముక్షులకు నిత్యపారాయణోపయుక్తమగునటులఁ బ్రచురింపఁ దలచినాఁడ. శ్రీమద్గీతాది పారాయణమువలె సూత్రపారాయణము నంతగాఁ గానము. తదర్థదురవగాహత్వమె యిందునకుఁ గారణమని నేనెన్నిద. ఈకొఱఁత నివారించుటకును సర్వహిందూమతాధారమా బ్రహ్మసూత్రార్థమును నాశక్తికొలఁది దేశభాషను బహుభంగుల వ్యాపింపఁజేయుటకును, "బ్రహ్మసూత్రార్థసంగ్రహము" ను పేరిట నీగ్రంథమును రచియించితి. ఇందలిపద్యములు పెక్కులాంధ్రశారీరకమున నధికరణశీర్షికలుగ నున్నవియె. వానింబ్రకృతానుసారముగఁ గొంతమార్చి యందలి లోటులఁ బూర్తిపరచి సూత్రార్థస్మృతిదార్ఢ్యమునకై యిందు మరలఁ బ్రచురించెద. ఆంధ్రశారీరకమును ముందు పఠించినవారి కీగ్రంథము మిగులనుపయుక్తము. అట్టివారే దీనికి ముఖ్యాధికారులు. సూత్రపరిష్కృత విషయముమాత్ర మిందుఁ దెలియుఁగాని తదంగములన్నియు విశదములు కావు.

పాదారంభమునఁ దదంతర్గతాధికరణ స్మరణమునకయి ప్రత్యేక పద్యముల రచియించినాఁడ. సూత్రార్థ పద్యరచనయం దీక్రింది నియమముల సాధ్యమగువరకవలంబించినాఁడ:—

# ఉపోద్ఘాతము.

౧. సూత్రాక్షరములను దద్విషయ వాక్యార్థమును గూడినదనుకఁ బద్యమున నిమిడిచి నిరర్థకపదములఁ బ్రయోగింపకుండుట;

౨. జ్ఞాపక సౌలభ్యమునకై సూత్రార్థమును గందపద్యములలోఁ గూర్చుట.

శా॥ శ్రీవల్లూరి మహాన్వవాయుఁడ యజుర్వేదిన్ నియోగిన్ శుచిన్।
శ్రీవత్సాంకబుధాగ్రగణ్యసుతుఁడన్ శ్రీమజ్జగన్నాథరా।
డ్వ్యాపఖ్యాతుఁడ సాంప్రదాయికుఁడ నేపారాశరుండన్ జగ।
జ్జీవబ్రహ్మపదార్థతత్వ విలసజ్జిజ్ఞాస నాఁకొప్పఁగాన్॥

కం॥ రచియించికందమాలఁగఁ। బ్రచురించితిబ్రహ్మసూత్రవాక్యసుమములన్
రుచిరంబై యీకబ్బము। పచరించుంగాత ధాత్రిబ్రహ్మవధిగాన్॥

చం॥ కలియుగ వత్సరాలయిదిఁకన్ జనఁ బంచసహస్ర సంఖ్య యాఁ।
గెలసిననూటయాఱిఁకను గ్రీస్తుశకద్విసహస్రసంఖ్యయా।
సల జయనామవత్సరపుటాశ్వయుజంబున నీప్రబంధమున్।
వెలయఁగఁ జేసితిన్ బొదలువేడ్క విశాఖునిపట్టణంబునన్॥

కలియుగాది ౪౯౯౫ సం॥ క్రీస్తుశకము ౧౮౯౪ సం॥ అక్టోబరు తేది.
జయనామసం॥ ఆశ్వయుజశు ౧౦ జయవారము. విశాఖపట్టణము.

# బ్రహ్మసూత్రార్థ సంగ్రహము.

## ప్రథమాధ్యాయము. ప్రథమపాదము.

క॥ జిజ్ఞాస్యు జన్మకారణుఁ। బ్రజ్ఞాపక శాస్త్రయోనిఁ బరిపూర్ణు నశ।
బ్దజ్ఞేశు రసమునంతరుఁ। బ్రజ్ఞాంబరుఁ బ్రాణుదీప్తివజ్రిన్ గొల్తున్॥

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౧॥ జిజ్ఞాసాధికరణము. | ౧॥ అథాతో బ్రహ్మజిజ్ఞా[illegible]॥ | సాధనచతుష్టయసంపత్త్యనంతరము కర్మఫలము లనిత్యములనియు బ్రహ్మము నిత్యానందస్వరూపమై ప్రాప్యముగనున్న దనియుఁ దెలియును గాన బ్రహ్మవిచారము కర్తవ్యము. | సాధనచతుష్టయోర్ధ్వము।<br>బాధితములు కర్మజన్య ఫలము లటంచున్।<br>బోధమగుఁగాన బ్రహ్మవి।<br>శోధకజిజ్ఞాసవలయు శుద్ధుల కెల్లన్॥ |
| ౨॥ జన్మాద్యధి॥ | ౨॥ జన్మాద్యస్య యతః॥ | ఈప్రపంచమునకు సృష్టిస్థితి భంగములు దేనినుండి కలుగునో యదియె బ్రహ్మము. | ఎవ్వని సంకల్పముచే।<br>నివ్వనజభవాండభాండమింపారంగా।<br>నివ్వటిలి పెరిగి లయమగు।<br>నవ్వేదోదితుఁడె బ్రహ్మ మాత్మ యనువ్వే॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము- | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౩॥ శాస్త్రయోనిత్వాధి॥ | ౩॥ శాస్త్రయోనిత్వాత్॥ | సర్వార్థ ప్రకాశకమయిన వేదమును బుట్టించుటవలన బ్రహ్మము సర్వజ్ఞమును సర్వకారణమును— ఒండె— శాస్త్ర ప్రమాణమువలన బ్రహ్మమె జగజ్జన్మాది కారణము. | విశ్వార్థప్రచురములై।<br>విశ్వవిభాజకములైన వేదము లేస।<br>ర్వేశ్వరునకు లీలాగతి।<br>నిశ్శ్వాసము లట్టివాఁడు నిఖిలజ్ఞుండౌ॥<br>సగుణాత్మకమగు బ్రహ్మము।<br>జగదుదయస్థితివినాశజనకంబనుచున్।<br>నిగమప్రమాణపుంజం। ( కృతల్॥<br>బగణితముగ నుడువు. నిలువ వనుమానో |
| ౪. సమన్వయాధికరణము. | ౪॥ తత్తు సమన్వయాత్॥ | బ్రహ్మమునకుశాస్త్రప్రమాణకత్వము లేదనుమాట యయుక్తము. షడ్విధ లింగములచే శాస్త్రమును జక్కఁగానన్వయించుటవలనఁ బూర్వోక్త లక్షణములు గల బ్రహ్మము శాస్త్రప్రమాణము కలదని తెలియవచ్చును. | భువనోత్పత్తిస్థితి లయ।<br>(1)భవమై సర్వజ్ఞమైన బ్రహ్మము కలదం।<br>చవగమ్యమగు నిగమముల।<br>నవిషడ్విధలింగముల సమన్వితములుగాన్॥ |

(1) కారణము.

| | | | |
|---|---|---|---|
| | | ఒండె— బ్రహ్మమునకు శాస్త్రప్రమాణకత్వము లేదనుమాట యయుక్తము. వేదాంతతాత్పర్యనిశ్చయమువలన నఖండమగు బ్రహ్మము శాస్త్రప్రమాణము కలదని తెలియవచ్చును. | సత్యము జ్ఞానమనంతము।<br>నిత్యము నిష్కల్మషమును నిరుపాధికమున్।<br>(1) శ్రుత్యుదితము నైకాత్మ్య।<br>ప్రత్యయసారము నఖండవస్తువును వే॥ |
| ఈక్షత్యధికరణము. | ౫॥ ఈక్షతేర్నాశబ్దం. | సాంఖ్యపరికల్పితమగు ప్రధానము జగత్కారణము కాదు; ఆజగత్కారణము నకీక్షణము "తదైక్షతే"త్యాది శ్రుతియందుఁ జెప్పఁబడి యుండుటవలనఁ బ్రధానము వేదశబ్దావాచ్యము. | ఈక్షిత్యాదికవిశ్వం।<br>బీక్షితమై సృష్టియగుట; నీక్షణకృతికిన్।<br>మోక్షముగలుగుట; సుప్తదు।<br>సాక్షింబొందుటను; సత్తశబ్దంబగునే॥<br>౫। ౭। ౮ సూ॥ |
| | ౬॥ గౌణశ్చేన్నాత్మశబ్దాత్॥ | ఈక్షితృత్వమౌపచారికమంటివేని శ్రుతియందు 'అనేనజీవేనాత్మనా' యని యాత్మశబ్దప్రయోగముండుటవలన నది సంభవింపదు. | |
| | ౭॥ తన్నిష్ఠస్య మోక్షోపదేశాత్॥ | సత్పదార్థమందభేదజ్ఞానము కలవానికి మోక్షప్రాప్తియగునని "అథసంపత్స్యే" | |

(1) శ్రుతి- ఉత్ - ఇతం.

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | యనుచో నుపదేశింపఁబడుటవలన నాత్మశబ్దమచేతనమగు ప్రధానపరము కాఁజాలదు. | |
| | ౮॥ హేయ త్వావచ నాచ్చ॥ | సచ్ఛబ్దవాచ్యము హేయముగాఁ జెప్పఁబడకపోవుటవలనను, అది ప్రధానము కాఁజాలదు. | |
| | ౯॥ స్వాప్యయాత్॥ | సచ్ఛబ్ద సమానార్థకమగు నాత్మయందు జీవునకు సుషుప్త్యవస్థలో లయము కలుగుచుండుటవలన సచ్ఛబ్ద వాచ్యము ప్రధానముకాఁజాలదు. | |
| | ౧౦॥ గతిసామాన్యాత్ | జగత్కారణావబోధక శ్రుతుల తాత్పర్యమునకు సమాన భావము కలిగి | శ్రుతిగతిసమతన్ శ్వేతా।<br>శ్వేతరోపనిషత్తునందు సద్వాచ్యంబే। |

| | | | |
|---|---|---|---|
| | | యుండుటవలనఁ బ్రధానము జగత్కారణముకాదు. | శ్రుతమైయుంటన్, దద్దే। యతవినరామిఁ,బరుఁడెజగదారంభకుడా॥ ౯, ౧౦, ౧౧ సూ॥ |
| | ౧౧॥ శ్రుతత్వాచ్చ॥ | సర్వజ్ఞమగు బ్రహ్మమే జగత్కారణమని శ్వేతాశ్వతరమున వినఁబడుటచే నచేతనమగు ప్రధానము జగత్కారణము కాదు. | |
| ౬॥ ఆనందమయాధి॥ | ౧౨॥ఆనందమయోభ్యాసాత్॥ | వృత్తికారార్థము— ఆనందశబ్దము పరమాత్మపరముగాఁ దైత్తిరీయమునఁ బలుమారు ప్రయోగింపఁబడియుండుటవలన "అన్యోంతర ఆత్మానందమయః" అనుచో నానందమయశబ్దవాచ్యుఁడు పరమాత్మయే. | ఆనంద ప్రచురుండై। యానందప్రదుఁడు నాఁగ ఖ్యాతింగల యా। యానందవాక్యబోధితుఁ। (చేన్॥ డానందమయుండు పరుఁడె యభ్యాసము ౧౨. ౧౩, ౧౪ సూ॥ |
| | | శంకరార్థము. తైత్తిరీయమున బ్రహ్మపదమునకు మరల మరలఁ బ్రయోగముండుటవలన నానందమయ వాక్యమున నున్న "బ్రహ్మపు | తుచ్ఛాన్నమయ ప్రభృతి ప। రిచ్ఛిన్నము గాక వర తురీయాత్మకమై। సచ్ఛబ్ద ద్యోతితమౌ। పుచ్ఛ బ్రహ్మమ్మఖండ పూర్ణంబరయన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | | చ్ఛం ప్రతిష్ఠా" యనుచో బ్రహ్మశబ్ద వాచ్యము స్వప్రధానమేకాని యది యానందమయున కవయవము కాదు. | |
| | ౧౩॥ వికారశబ్దాన్నేతి చేన్నప్రాచుర్యాత్ | వృ॥ వికారార్థము నిచ్చు మయట్ప్రత్యయ ప్రయోగ ముండుటవలన నానందమయుఁడు పరమాత్మ కాఁడంటివేని నది సరికాదు; మయట్ప్రత్యయమిచట బాహుళ్యార్థ బోధకము. | |
| | | శం॥ శ్రుతియం దవయవార్థము నిచ్చు పుచ్ఛశబ్దప్రయోగ ముండుటవలన బ్రహ్మము స్వప్రధానము కాదంటివేని నది సరికాదు; పుచ్ఛశబ్దమిచటఁ బుచ్ఛసదృశమ | |

| | | |
|---|---|---|
| | గు నాధారపరముగాఁ దరుచుఁ బ్రయోగింపఁబడియున్నది. | |
| ౧౪॥ తద్ధేతువ్యపదేశాచ్చ॥ | వృ॥ బ్రహ్మమానందప్రదమని "ఏష హ్యేవానందయాతి" యను శ్రుతి తెలుపుచుండుటవలనను మయట్ప్రత్యయము ప్రాచుర్యపరమే॥<br>శం॥ బ్రహ్మపుచ్ఛమ్మనువాక్యమందుఁ బ్రతిపాదింపఁబడిన బ్రహ్మము సమస్త వికారజాతమునకు హేతువుగా "ఇదగ్ం సర్వమసృజత" యను శ్రుతి తెలుపుచుండుటవలనను బ్రహ్మము స్వప్రధానమే. | |
| ౧౫॥ మాంత్రవర్ణికమేవచగీయతే॥ | వృ॥ "సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ" యనుమంత్రాక్షరములచేఁ బ్రతిపాదింపఁబడిన వస్తువే "అన్యోఽంతర ఆత్మానందమయః" అను బ్రాహ్మణమందును గానము చేయఁబడియున్నది. ఈహేతువువ | మంత్ర బ్రాహ్మణములు సమ।<br>తంత్రము, లితరుండు సృష్ట్యాదక్షుఁడు,<br>మంత్రితుఁడున్, దతాఽపిల। (భిన్నా<br>తంత్రగము జడము, శ్రుతియనెఁ దద్యో<br>గంబున్॥<br>౧౫, ౧౬, ౧౭, ౧౮, ౧౯ సూ॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | లనఁగూడ నానందమయుఁడు పరమాత్మయే. | |
| | | శం॥ "బ్రహ్మవిదాప్నోతి పరం" అను మంత్రాక్షరములయందుఁ బ్రతిపాదింపఁబడిన వస్తువే "బ్రహ్మపుచ్ఛం ప్రతిష్ఠా" యను బ్రాహ్మణమందును గానము చేయఁబడి యున్నది. ఇందువలనఁ గూడ బ్రహ్మము స్వప్రధానమే. | |
| | ౧౬॥ నేతరోనుపపత్తేః | వ్య॥ జగత్స్రష్ట్రత్వాదికము జీవునకు పపన్నము కాకపోవుటవలన బ్రహ్మేతరుఁడగు జీవుఁ డానందమయ శబ్దవాచ్యుఁడు కాఁడు. | |

| | |
|---|---|
| | శం॥ జగత్స్రష్టృత్వాది ధర్మములు బ్రహ్మేతరుఁడగు నానందమయున కనఁగా జీవున కుపచరించకపోవుటవలన వాఁడీప్రకరణ ప్రతిపాద్యుఁడు కాఁడు. |
| ౧౭॥ భేదవ్యపదేశాచ్చ | వృ॥ జీవుఁ డానందమయుని కంటె భిన్నుఁడుగాఁ జెప్పఁబడి యుండుటవలనను, ఆనందమయుఁడు జీవుఁడు కాఁడు. |
| | శం॥ ఆనందమయుఁడు పరమాత్మకంటె భిన్నుఁడుగాఁ జెప్పఁబడి యుండుటవలనను వాఁడు పరమాత్మ కాఁడు. |
| ౧౮॥ కామాచ్చ నానుమానాపేక్షా॥ | వృ॥ జగత్కారణముగా నిందు వివక్షింపఁబడిన యానందమయ పదార్థము సంకల్పించినట్లు "సో౽కామయతే"త్యాది వాక్యమునఁ జెప్పఁబడుటవలన నాకారణము ప్రధానము కాదు. |
| | శం॥ భృగువల్లియం దానంద శబ్దమా |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | త్రప్రయోగ ముండుటవలనను, ఆనందమ యుండు బ్రహ్మమని యూహింపనవకాశ ము లేదు. | |
| | ౧౯॥ అస్మిన్నస్యచ తద్యోగం శాస్తి॥ | వృ॥ ఈ యానందమయ ప్రకరణమం దానందమయ విషయకజ్ఞానముగల జీవున కానందమయునితో సంయోగమును శాస్త్రము విధించుచున్నది.<br>శం॥ పుచ్ఛబ్రహ్మమం దానందమయునికిఁ దాదాత్మ్యమును శాస్త్రము విధించుచున్నది. | |
| [illegible]॥ అంతరధి॥ | ౨౦॥ అంత స్తద్ధర్మోపదేశాత్॥ | అక్ష్యాదిత్యమధ్యవర్తికిఁ బరమేశ్వరధర్మములున్నట్లు చెప్పఁబడుటవలన వాఁడు పరమేశ్వరుఁడే. | నేత్రాదిత్యాంతరుఁడై।<br>సూత్రాత్మగుణప్రయుక్తి శోభిలు నా చి।<br>న్మాత్రుని హిరణ్యశ్మశ్రు సు। |

౧౧

| | | | |
|---|---|---|---|
| | ౨౧॥ భేదవ్యపదేశాచ్చాన్యః॥ | అంతర్యామి బ్రాహ్మణమున భేదముగాఁ జెప్పఁబడియుండుటవలనను, సూర్యమండలాభిమాన దేవతకంటె హిరణ్మయ పురుషుఁడన్యుఁడు. | గాత్రుని సుదితు సూర్యభిన్నుఁ గను మీఁదుని ౨౦, ౨౧ సూ॥ (గాన్॥ |
| ౮॥ ఆకాశాధి॥ | ౨౨॥ ఆకాశస్తల్లింగాత్॥ | "అస్య లోకస్య కాగతిరిత్యాకాశ ఇతి" యనుచో సర్వ భూతోత్పత్తిలయాది బ్రహ్మలక్షణము లాకాశమునకుఁ జెప్పఁబడుటవలన నాకాశశబ్దవాచ్యమించటఁ బరబ్రహ్మమే కాని భూతాకాశము కాదు. | లోకోత్పత్తి వినాశము।<br>లేకతమునఁ గలుగుచున్న వేపెనుభూతం।<br>బేకాశ్రయమన్నిటికా।<br>యాకాశపద ప్రతీతుఁ డాత్మయె చూడన్॥ |
| ౯॥ ప్రాణాధి॥ | ౨౩॥ అతఏవ ప్రాణః॥ | పూర్వసూత్రోదాహృత బ్రహ్మలింగములే "కతమాసా దేవతేతి- ప్రాణఇతి" యనుచోఁ బ్రాణమునకుఁగూడఁ జెప్పఁబడుటవలనఁ బ్రాణశబ్దవాచ్యము బ్రహ్మమే కాని ప్రాణవాయువు కాదు. | ఎందుండి యుద్గమింపుచు।<br>నెందున భూతంబు లుపరమించును చేనిన్।<br>జెందును జీవుఁడు సుప్తిన్।<br>బొందిన,నలప్రాణశబ్దబోధ్యము పరుఁడే॥ |

డినది: ఉపాధిద్వారముగానేకదా శ్రుత్యంతరమందును బ్రహ్మోపాసనము తెలియవచ్చుచున్నది.

అర్థాంతరము:—గాయత్రివలెనె బ్రహ్మమునకుఁ జతుష్పదగుణసామ్యముండుటవలన, నేగాయత్రీ శబ్దమూలముగ బ్రహ్మమునందుఁ జిత్తసమర్పణము బోధింపఁబడెనో యాగాయత్రీ శబ్దముచేఁ బూర్వవాక్యమున బ్రహ్మమే నిర్దేశింపఁబడియుండుటచేఁ బ్రకరణ ప్రతిపాద్యము గాయత్రీచ్ఛందస్సు కాదు. ఇటులనేకదా ఛందోభిధాయకములగు శబ్దములు సంఖ్యాసామ్యమునుబట్టి శ్రుత్యంతరమున నన్యార్థము నిచ్చుచున్నటుల దృశ్యములగుచున్నవి.

౨౬॥ భూతాదిపాదవ్య

భూతాదులు గాయత్రికంశమను నిర్దే

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | ప దేశోపపత్తేశ్చైవమ్॥ | శము సందర్శించుటవలనఁ గూడఁ జైప్రకారము గాయత్రీశబ్దము బ్రహ్మబోధకమే. | |
| | ౨౭॥ ఉపదేశభేదాన్నేతిచే న్నోభయస్మి న్నప్యవిరోధాత్॥ | "దివి, దివః" అను సప్తమీ పంచమీ విభక్త్యంత శబ్దోపదేశ భేదమువలన గాయత్రీవాక్యమందు నిర్దేశింపఁబడిన వస్తువు జ్యోతిర్వాక్యమందాకాంక్షింపఁబడలేదంటివేని నది సరికాదు. ఏలననఁగా నీయుభయోపదేశములయందును విరోధములేదు. | |
| ౧౧॥ఇంద్రప్రాణాధి॥ | ౨౮॥ ప్రాణస్తథానుగమాత్॥ | "ప్రాణోస్మి ప్రజ్ఞాత్మా" యనుచోఁ బ్రాణశబ్దము బ్రహ్మపరముగా వాక్యస | ఏనియుపాసనము సురా। పాన స్తేయాద్యఘములఁ బాపున్నవి నా॥ |

మన్వయ ముండుటవలన నది ప్రాణవాయుపరము కాదు.

పాణుఁడె ప్రజ్ఞానాత్మయు।
నానందంబజరమమృతమాయువుఁదలపన్॥

౨౯॥ నవక్తు రాత్మోప దేశాదితిచే దధ్యాత్మ సంబంధ భూమాహ్యస్మిన్॥

ఉపదేశకుఁడగు నింద్రుని స్వస్వరూపధ్యానము బోధింపఁబడుటవలనఁ బ్రాణశబ్దమిచట బ్రహ్మవాచకము కాదంటివేని సరికాదు; ఏలననఁగా నీప్రకరణమందుఁ బ్రత్యగాత్మ ధర్మకథన బాహుళ్యము కలదు గావునఁ బ్రాణపదమింద్రదేవతాపరము కాదు.

ఆధ్యాత్మిక సంబంధము।
హృద్యంబై బహుళమగుట నిందాత్మ
బోధ్యంబుగాదు, మఱియున్। (యిటన్।
సాధ్యము స్వాత్మోపదిష్టి శాస్త్రజ్ఞులకున్॥

౨౯॥ ౩౦ సూ॥

౩౦॥ శాస్త్ర దృష్ట్యా తూపదేశో వామ దేవవత్॥

శాస్త్రమందుఁ జెప్పఁబడిన రీతిని స్వాత్మయె పరమాత్మయని యింద్రుఁడు తెలిసినవాఁడగుటచే వామదేవుని యుపదేశమువలెనే యింద్రునిచే "మామేవ విజానీహి" యని చేయఁబడిన స్వాత్మోపదేశమును, ఉపపత్తి కలదగుచున్నది.

౩౧॥ జీవముఖ్యప్రాణ

జీవముఖ్యప్రాణములకే యుపపన్న

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందములు. |
|---|---|---|---|
| | లింగాన్నేతిచేన్నోపాసా త్రైవిధ్యా దాశ్రితత్వా దిహ తద్యోగాత్॥ | ములగు ధర్మములు శ్రుతియందుఁ జెప్పఁబడుటవలనఁ బ్రాణపదవాచ్యము బ్రహ్మము కాదంటివేని నది సరికాదు. ఏలననఁగా, (౧) పూర్వపక్షివాదము నిజమైనచో నొక్కటే ప్రకరణమునఁ ద్రివిధోపాసనములు బోధించినట్లగును; (౨) ప్రాణశబ్దము బ్రహ్మపరముగా శ్రుత్యంతరమునఁ గూడఁ బరిగ్రహింపఁబడి యున్నది; (౩) ఈప్రకరణమందు శ్రుత్యంతరమందు వలెనే ప్రాణమునకు బ్రహ్మలింగములు చెప్పఁబడియున్నవి. కావునఁ బ్రాణపద వాచ్యము జీవముఖ్య ప్రాణములలో నెద్దియుఁగాదు. | జీవుఁడు ముఖ్యప్రాణముఁ। గా వల దల ప్రాణశబ్దగదితము లు;పాసా। త్రైవిధ్యముచే, వేఱొక। తావున నిట్టెయుంట; నిటను దద్యోగము (చేత॥ |

ఓం తత్సత్.

# బ్రహ్మసూత్రార్థ సంగ్రహము.

## ప్రథమాధ్యాయము. ద్వితీయపాదము.

కం॥ సర్వనిగమప్రసిద్ధుని। సర్వాత్మను హృద్గుహాధిశాయిని నేత్రిం।
తర్వర్తి నంతరాత్మను। పర్వేద్యు నదృశ్యుఁ గొల్తు వైశ్వానరునిన్॥

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౧॥ సర్వత్ర ప్రసిద్ధ్యధి॥ | ౧॥ సర్వత్ర ప్రసిద్ధోపదేశాత్॥ | సమస్తవేదాంతములయందును బ్రహ్మమే జగత్కారణమని ప్రసిద్ధముగా నుపదేశింపఁబడి యుండుటవలన "తజ్జలానితి శాంతఉపాసీతే" త్యాది వాక్యమున మనోమయత్వాది ధర్మములచే నుపాస్యుఁడుగా వర్ణింపఁబడినవాఁడు పరమాత్మయే కాని శారీరుఁడు కాఁడు. | "సర్వంఖల్విదమ"ను శ్రుతి। సర్వేశ్వర పరము, కాక శారీరునకున్। నిర్వాహమగునె తజ్జల। తోర్వీజ్యాయస్త్వ ముఖ గుణోన్నతిఁదలఁc (పన్॥ ౧, ౨, 3 సూ॥ |
| | ౨॥ వివక్షితగుణోపప | శ్రుత్యుక్తములగు సత్యసంకల్పత్వాది | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | త్తేశ్చ॥ | గుణములు బ్రహ్మమున కుపపన్నములగు చుండుటవలన నిచట బ్రహ్మమే యుపాస్యము. | |
| | ౩॥ అనుపపత్తేస్తు నశారీరః॥ | వివక్షిత గుణములు జీవున కుపపన్నములు కాకుండుటవలన నిశ్చయముగా వాఁడుపాస్యుఁడు కాఁడు. | |
| | ౪॥ కర్మకర్తృవ్యపదేశాచ్చ॥ | మనోమయత్వాది గుణకుని ప్రాప్యముగాను శారీరుని ప్రాప్తనుగాను శ్రుతి తెలుపుచుండుటవలనను శారీరుఁ డుపాస్యుఁడు కాఁడు. | శారీరుఁ డుపాస్యుఁడు కాఁ। డారూఢిగఁ గర్మకర్తృతాఖ్యానముచే। నారయ శబ్దవిశేషము। నీరీతిని స్మృతియుఁగూడనిరవొందుటచేన్॥ ౪, ౫, ౬ సూ॥ |
| | ౫॥ శబ్దవిశేషాత్॥ | "అయమంతరాత్మన్ పురుషో హిరణ్మయః'' అనుచో సప్తమ్యంత ప్రథమాం | |

| | | |
|---|---|---|
| | తపదభేద ముండుటవలన నుపాస్యుఁడగు మనోమయత్వాది గుణకుఁ డుపాసకుఁడగు శారీరునికంటె నన్యుఁడు. | |
| ౬॥ స్మృతేశ్చ॥ | "ఈశ్వరస్సర్వభూతానాం" మిత్యాది స్మృతివాక్యమువలనఁ గూడ జీవేశ్వరులు భిన్నులు. | |
| ౭॥ అర్భకౌక స్త్వా త్తద్వ్యపదేశాచ్చ నేతి చే న్న, నిచాయ్యత్వా దేవం వ్యోమ వచ్చ॥ | "ఏషమఆత్మాన్తర్హృదయే***అణీయాన్ వ్రీహేర్వా యవాద్వా" అనుచో నుపాస్యున కల్పస్థానాశ్రయత్వా ణీయస్త్వములు చెప్పఁబడుటవలన వాఁడీశ్వరుఁడు కాఁడంటివేని నది సరికాదు. ఏలననఁగా సర్వగతమగు నాకాశమునకువలెనె యుపాధినిబట్టి పరిచ్ఛిన్నాయతనత్వాణీయస్త్వములు సిద్ధించునని యోచింపఁదగియున్నది. | అల్పౌకోఽణీయస్త్వ సు। కల్పన సర్వగతమైన ఖమ్మునకువలెన్। బాల్పుగ (1) నిచాయ్య మాత్మకుఁ। గీల్పడదనుభవము నిహాతకెల్చిషుఁ డగుటన్॥<br>౭, ౮ సూ॥<br><br>(1) యోజనీయము. |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | ౮॥ సంభోగప్రాప్తి రితిచేన్న వైశేష్యాత్। | సర్వప్రాణిహృదయసంబంధముచే నీశ్వరునకు సుఖదుఃఖాద్యనుభవము ప్రసక్తించునంటివేని నట్లు కాదు. ఏలననఁగా నపహతపాప్మత్వాది జీవవిరుద్ధధర్మవిశేషమీశ్వరునకుఁ గలదు. | |
| ౨॥ అత్త్రధి॥ | ౯॥ అత్తా చరాచర గ్రహణాత్॥ | కఠవల్లియం దుపదేశింపఁబడిన "ఓదనోపసేచన" వ్యాపారకర్త, స్థావరజంగమాత్మక ప్రపంచభక్షకుఁ డనఁబడుటవలన వాఁడు పరమేశ్వరుఁడేకాని జీవుఁడు కాఁడు. | ఓదనము చరాచర చయ।<br>మోదన సంస్కార వస్తు వాగి మృత్యువు<br>నాదటఁ గొను భూతంబున। (గా<br>కాదరువాత్మయె ప్రకరణసార్థక్యము చేన్।<br>౯, ౧౦ సూ॥ |
| | ౧౦॥ ప్రకరణాచ్చ॥ | ఇది బ్రహ్మవిషయక ప్రకరణమగుటవలనఁ గూడ నిచట భక్షకుఁడుఁగాఁ జెప్పఁబడినవాఁడు పరమేశ్వరుఁడే॥ | |

| | | | |
|---|---|---|---|
| ౩॥ గుహాధి॥ | ౧౧॥ గుహాం ప్రవిష్టా<br>వాత్మానౌహి తద్ద<br>ర్శనాత్॥ | కఠవల్లియందు హృదయగుహాప్రవిష్టులుగాఁ జెప్పఁబడినవారు జీవాత్మ పరమాత్మలుగాని బుద్ధిజీవులుకారు. ఏలననఁగా వారిరువురకే గుహాప్రవేశము శ్రుతులయందు బోధింపఁబడియున్నది. | హృదయగుహాంతస్థానము।<br>సదనముగాఁ గల్గి కర్మజనితఫలములన్।<br>మెదవెడి వస్తుద్వంద్వము।<br>గద జీవేశ్వరులు గంతృగంతవ్యతలన్॥<br>౧౧, ౧౨ సూ॥ |
| | ౧౨॥ విశేషణాచ్చ॥ | శ్రుతియందలి గంతృగంతవ్యాది లింగములచేఁగూడ జీవాత్మ పరమాత్మలే ప్రకరణప్రతిపాద్యులు. | |
| ౪॥ అంతరాధి॥ | ౧౩॥ అంతరఉపపత్తేః॥ | “యఏషోఽక్షిణి పురుషోదృశ్యతే” అనుచో నక్ష్యంతరపురుషుఁడు పరమాత్మయే, ఏలననఁగా శ్రుత్యుక్తధర్మములతనికేయుపపన్నము లగుచున్నవిగాని ప్రతిబింబ, విజ్ఞానాత్మ, దేవతాత్మల కుపపన్నము లగుటలేదు. | అక్షిప్రదృశ్యపురుషం।<br>డక్షురుఁ డమృతుండు నభయుఁ డాత్మయు<br>సాక్షాత్ప్రతిబింబాది వి। (గానన్।<br>లక్షణుఁడై వెలయునతఁడులలిబ్రహ్మంబే॥ |
| | ౧౪॥ స్థానాది వ్యపదే | పరమేశ్వరునకు నివాసనామరూపము | స్థానోన్నామ సురూపో। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహతాత్పర్యము- | అధికరణార్థకందమాల. |
|---|---|---|---|
| | శాచ్చ॥ | లు శ్రుత్యంతరమునఁగూడ నుపదేశింపఁబడియుండుటచే నిచట నక్ష్యంతరుఁడు పరమాత్మయే. | ద్గానాన్యశ్రుతులునుంటఁ దత్సుఖయుక్తా। ఖ్యాన శ్రుతివిద్గత్యభి। ధానమ్ముల నక్షిగతుఁడు తద్బ్రహ్మంబే॥ ౧౪, ౧౫, ౧౬ సూ॥ |
| | ౧౫॥ సుఖవిశిష్టాభిధానాదేవచ॥ | "ప్రాణోబ్రహ్మ - కంబ్రహ్మ" యని యక్ష్యంతరపురుషునకు సుఖప్రయుక్తత్వము చెప్పఁబడుటవలనఁగూడ నతఁడు పరమేశ్వరుఁడే. | |
| | ౧౬॥ శ్రుతోపనిషత్క గత్యభిధానాచ్చ॥ | వేదాంతరహస్యవేత్తకేయుత్తమగతి కలుగునో యదియె గతి యీయక్ష్యంతర పురుషవిదునకును గలుగునని తెలుపఁబడుటచే నక్ష్యంతర పురుషుఁడు పరమేశ్వరుఁడే. | |

| | | | |
|---|---|---|---|
| | ౧౭॥ అనవస్థితే రసం<br>భవాచ్చ నేతరః॥ | ప్రతిబింబాత్మకు నేత్రమున నియతస్థి<br>తిలేకుండుటవలనను శ్రుత్యుక్త ధర్మములు<br>వానికిఁగాని విజ్ఞానాత్మ దేవాత్మలకుఁగా<br>ని లేకుండుటవలనను, అక్ష్యంతర పురుషుఁ<br>డీయాత్మలలో నెవ్వఁడును గాఁడు. | ప్రతిబింబ జీవసూర్యులు।<br>ప్రతిపాదితులిచటఁగారు పరిశీలింపన్।<br>బ్రతిబింబునకనవస్థితి।<br>నితరుల్ శ్రుత్యుక్తధర్మహీనులు గానన్॥ |
| ౫॥ అంతర్యామ్య<br>ధి॥ | ౧౮॥ అంతర్యా మ్యధి<br>దైవాదిషు తద్ధర్మ<br>వ్యపదేశాత్॥ | ఆధిదైవాధిలోకాదులయం దంతర్యా<br>మిగానున్నవానికి బ్రహ్మధర్మములు చె<br>ప్పఁబడుటచే వాఁడు పరమేశ్వరుఁడే; అం<br>తియెకాని దేవతాత్మయొండె సిద్ధయోగి<br>యొండె కాఁడు. | సాంతములగు భూతాదుల।<br>నంతరుఁడై వానికి న్నియామకుఁడౌ ధీ।<br>మంతుఁడు శ్రీమంతుఁడు స।  (సువ్వే॥<br>ర్వాంతర్యామ్యమృతుఁడు పరమాత్మయ<br>అధిదైవాధ్యాత్మాదుల।<br>నధిగతుఁడైయున్నపురుషుఁడమృతాత్మత్వ<br>ప్రథితుండీదృశపరమా।<br>త్మధర్మములావవు దేవతాయోగులకున్॥<br>౧౮ సూ॥ |
| | ౧౯॥ నచస్మార్తమతద్ధ<br>ర్మాభిలాపాత్॥ | సాంఖ్యస్మృతి ప్రతిపాద్యమైన ప్రధా<br>నమంతర్యామి కాఁజాలదు. ఏలననఁగాఁ | స్మార్తంబంతర్యామిగ।<br>వర్తిలదు విరుద్ధ ధర్మవర్ణన ముంటన్। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | | ప్రధానముకు సంభవింపని చేతనధర్మములు దానికిఁ జెప్పఁబడియున్నవి. | గీర్తించిరి జీవేతరు।<br>స్మర్తృవ్యనిగాను గాణ్వమాధ్యందినులున్॥<br>౧౯, ౨౦ సూ॥ |
| | ౨౦॥ శారీరశ్చోభయేపిహి భేదేనైన మధీయతే॥ | జీవుఁడును, అంతర్యామి కాఁడు. ఏలననఁగాఁ గాణ్వమాధ్యందినులీజీవుని నంతర్యామికంటె భిన్నునిగాఁ బఠింపుచున్నారు. | |
| ౬॥ అదృశ్యత్వాది గుణకాధి॥ | ౨౧॥ అదృశ్యత్వాది గుణకో ధర్మోక్తేః॥ | "యత్తదద్రేశ్య"మిత్యాది వాక్యమున నదృశ్యత్వాది గుణములతో వర్ణింపఁబడిన భూతయోని పరమాత్మయే; ఏలననఁగా సర్వజ్ఞత్వాది ధర్మములా భూతయోనికిఁ జెప్పఁబడి యున్నవి. | అక్షరపదవాచ్యంబై।<br>చక్షురగోచరమునైయు సర్వజ్ఞతతో।<br>లక్షితమహా స్మార్త్రాది వి।<br>లక్షణమగు భూతయోనిలలి బ్రహ్మఁ శే॥ |
| | ౨౨॥ విశేషణభేదవ్యపదేశాభ్యాంచ నేతరౌ॥ | "అపాణిర్ణోహ్యమనాశ్శుభ్రః"ఇత్యాదిశారీరభిన్నవిశేణ కథనమువలనను, "అ | పురుషాన్యవిశేణములఁ।<br>బరాక్షరవిభిన్నుఁడనెడు వ్యపదేశమునన్। |

| | | | |
|---|---|---|---|
| | | క్షరాత్పరతః పరః" అని ప్రధానభిన్నత్వ కథనమువలనను శారీరప్రధానములు భూతయోని శబ్దవాచ్యములు కావు. | వరరూపోపన్యాసము।<br>బరగుటఁ దద్భూతయోని పరమాత్ముండే॥<br>౨౨, ౨౩ సూ॥ |
| | ౨౩॥ రూపోపన్యాసాచ్చ॥ | భూతయోనికి సర్వభూతాంతరాత్మకమగు రూపము కలదని శ్రుతిచెప్పుటవలనఁ గూడ భూతయోని పరమేశ్వరుఁడే॥ | |
| ౭॥ వైశ్వానరాధి॥ | ౨౪॥ వైశ్వానరస్సాధారణశబ్దవిశేషాత్॥ | వైశ్వానర శబ్దము జాఠర భూతాగ్ని దేవతలకు సాధారణమై యున్నను, ఆత్మశబ్దము శారీర పరమేశ్వరులకు సాధారణమై యున్నను, జాఠర, భూతాగ్ని, దేవతా, శారీరుల కసాధారణములగు ద్యుమూర్ధత్వాది లింగములు ప్రకరణ ప్రతిపాద్యుఁడగు వైశ్వానరునకుఁ జెప్పఁబడుటవలన నతఁడు పరమేశ్వరుఁడే. | విశ్వాత్ముండై యపరిమి।<br>తైశ్వర్యోపేతుఁడగుచు నాత్మఖ్యాతిన్।<br>వైశ్వానరుఁడనఁబడు వాఁ।<br>డీశ్వరుఁడేకాక యన్యమెట్లగుఁ దలపన్॥<br>సాధారణశబ్ద విశే।<br>షాధికతన్; స్మర్యమాణమనుమానంబై।<br>బోధించుటఁ ద్రైలోక్యా।<br>పాధికు; (1) వైశ్వానరుండు పరమేశ్వరుఁడే॥<br>౨౪, ౨౫ సూ॥ |
| | ౨౫॥ స్మర్యమాణమను | విష్ణుపురాణమందు స్మరింపఁబడిన రూ | |

(1) పూర్వక్రియతో నన్వయము.

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | మానంస్యాదితి॥ | పము శ్రుత్యుక్తమగు పరమేశ్వరరూపమునకు జ్ఞాపకమగుచున్నది; కావున వైశ్వానరుఁడు పరమేశ్వరుఁడే॥ | |
| | ౨౬॥ శబ్దాదిభ్యోం తః ప్రతిష్ఠానాన్నేతిచేన్న, తథా దృష్ట్యుపదేశా దసంభవాత్పురుషమపి చైనమధీయతే॥ | అర్థాంతరమునిచ్చు నగ్ని వైశ్వానరశబ్ద ప్రయోగములవలనను, శ్రుతియందుఁ బ్రదేతాగ్నికల్పనయుండుటవలనను, వైశ్వానరునకు శరీరాంతరవస్థానము చెప్పఁబడుటవలనను, అతఁడు పరమేశ్వరుఁడు కాఁడు; ఇట్లంటివేని యుక్తముకాదు; ఏలననఁగా జాఠరుఁడగు వైశ్వానరునియందుఁ బరమేశ్వరదృష్టి యుపదేశింపఁ బడుటవలనను, కేవల జాఠరాగ్నికి ద్యుమూర్ధత్వాది ధర్మములు సంభవింపకపోవుటవలనను, వై | జాఠరదృష్ట్యుపదిష్టత! జాఠరమాత్రునకు (1) మూర్త్యసంభవమ జాఠరుఁడు పురుషుఁడనియొక! (గుటన్! పాఠంబుండుట నతండు పరమేశ్వరుఁడే॥ ౨౫, ౨౬ సూ॥ |

(1) ద్యుమూర్ధాత్మక శరీరము.

| | | |
|---|---|---|
| | శ్వానరుఁడు జాఠరాగ్నిమాత్రుఁడు కాఁడు; ఈవైశ్వానరునకుఁ బురుషవిధత్వమనఁగాఁ బురుషతుల్యత్వము వాజసనేయులు పఠింపుచున్నారు. | |
| ౨౭॥ అతఏవ న దేవతా భూతంచ॥ | ద్యుమూర్ధత్వాదికము లేకపోవుటచే నగ్న్యభిమాని దేవతయొండె భూతాగ్నియొండె వైశ్వానరశబ్దవాచ్యుఁడు కాఁడు. | |
| ౨౮॥ సాక్షాదప్యవిరోధం జైమినిః॥ | ప్రతీకోపాధుల సంబంధము లేకయే పరమేశ్వరోపాసనము ప్రత్యక్షముగా బోధింపఁబడినదని చెప్పినను బాధకము లేదని జైమిన్యాచార్యుని మతము. | సాక్షాత్పరమేశ్వరుఁడే।<br>యీక్షావిషయుఁడని పలికె నిట జైమినిః ప్ర<br>త్యక్షుంబగుఁ బ్రాదేశా।<br>ధ్యక్షత నని యాశ్మరథ్యుఁ డభిలాపించెన్॥<br>౨౮, ౨౯ సూ॥ |
| ౨౯॥ అభివ్యక్తేరిత్యాశ్మరథ్యః॥ | వైశ్వానరోపాసకుల కీశ్వరుఁడు ప్రాదేశమాత్రపరిమితితోఁ బ్రత్యక్షమగుటవలన శ్రుతివిరోధము లేదని యాశ్మరథ్యుని మతము. | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | ౩౦॥ అనుస్మృతే ర్బాదరిః॥ | మనోనుగుణముగా వైశ్వానరుని ధ్యానించుటవలన శ్రుతివిరోధము లేదని బాదరిముని మతము. | స్మృత్యనుసారధ్యానము। ప్రత్యేతవ్యంబటంచు బాదరిమునియున్। నిత్యము సంపద్రూపము। స్తుత్యంబని నిర్వచించె సుధి జైమినియున్॥ ౩౦, ౩౧ సూ॥ |
| | ౩౧॥ సంపత్తేరితి జైమినిస్తథాహిదర్శయతి॥ | మూర్ధాది చుబుకపర్యంత ప్రదేశములో విరాట్స్వరూపమునంతయు సంపాదించుటవలనఁ బ్రాదేశమాత్ర శ్రుతివిరోధము లేదని జైమిన్యాచార్యుఁడు తలఁచుచున్నాఁడు. ఇటులనేకదా వాజసనేయిబ్రాహ్మణమును దెలుపుచున్నది. | |
| | ౩౨॥ ఆమనంతి చైనమస్మిన్॥ | ఈపరమేశ్వరుని బ్రాదేశమాత్రస్థునిగ జాబాలురును జెప్పుచున్నారు.<br>ఓం తత్సత్. | ప్రాదేశమాత్రముననె యు। పాదేయుండభివిమానుఁడవిముక్తమునన్। (1) దాదేశ్యుఁడనుచుఁబలికిరి। వైదుషి జాబాలురిట్లె వైశ్వానరునిన్॥ |

(1) ఉపదేశ్యుఁడు.

# బ్రహ్మసూత్రార్థ సంగ్రహము.

## ప్రథమాధ్యాయము. తృతీయపాదము.

పంచపాది శార్దూలము:—

వ్యోమాద్యాయతనంబు భూమపదవాచ్యుం డక్షరుం డీక్షి క।
ర్మామోఘవ్యపదేశ్యుఁ డల్పదహరాభ్రిభ్రాజితుం డాత్మభా।
సామాహాత్మ్య విభాసితాఖిల జగజ్జాలుం డధీశుండు సు।
త్రామాది త్రిదివేశవేద్యుఁడు సశూద్రజ్ఞేయుఁడున్ శాస్త్ర తే।
జోమాన్యుండు నభఃపదుండు కడుఁ బ్రాజ్ఞుండున్ సదాబ్రోవుతన్॥

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందములు. |
|---|---|---|---|
| ౧॥ ద్యుభ్వాద్యధి॥ | ౧॥ ద్యుభ్వా ద్యాయతనం స్వశబ్దాత్ | యస్మిన్ద్యౌః పృథివీచాంతరిక్ష మోతమ్మనుచో దివి భువి లోనగువాని కాధారము బ్రహ్మమే. ఏలననఁగా శ్రుతియం దాత్మశబ్ద ప్రయోగ మున్నది. | * ఆయాత్మపదము ద్యుభ్వా।<br>ద్యాయతనము బ్రహ్మమనుచు వ్యపదేశిం<br>మాఱ్యాన్యంబ తదుక్తి; ను। (చున్;।<br>షేయంబగు ముక్తులకు; నమృతసేతువుగాన్॥<br>౧, ౨, ౩ సూ॥ |
| | ౨॥ ముక్తోపసృప్యవ్యప | ముక్తులకుఁ బ్రాప్యముగాఁ జెప్పఁబ | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | దేశాత్॥ | నుట వలన ద్యుభ్వాద్యాయతనము బ్రహ్మమే. | * ధ్యేయము ముక్తప్రాప్య-మ।<br>మేయ మసంగంబునై యమృత సేతువుగా। |
| | ౩॥ నానుమానమతచ్ఛబ్దాత్॥ | ప్రధాన బోధక శబ్దాభావమువలన ద్యుభ్వాద్యాయతనము ప్రధానము కాదు. | మాయాన్యమగుట ద్యుభ్వా। (లపన్॥<br>ద్యాయతనపదార్థము పరమాత్మమె త |
| | ౪॥ ప్రాణభృచ్చ॥ | ఉపాధి పరిచ్ఛిన్నుఁడగు జీవుఁడును ద్యుభ్వాద్యాయతనము కాఁడు. | † భేదవ్యపదేశమునన్।<br>బోధిగ బ్రహ్మప్రకరణమునఁ, గర్మఫలా। |
| | ౫॥ భేద వ్యపదేశాచ్చ॥ | జీవుఁడు ద్యుభ్వాద్యాయతనమునకంటె భేదముగాఁజెప్పఁబడుటవలన వారనన్యుల నఁగిట్టదు. | స్వాదనమునఁ, జెల్లదు ద్యు।<br>భ్వాదుల కాయతనమనుట ప్రాణధరున<br>౪, ౫, ౬, ౭ సూ॥ (కున్॥ |
| | ౬॥ ప్రకరణాత్॥ | ఇది బ్రహ్మవిషయిక ప్రకరణమగుటవలన జీవుఁడు ద్యుభ్వాద్యాయతనము కాఁడు. | † భేదవ్యపదిష్టత,నుప।<br>పాదిత బ్రహ్మప్రకరణబహుళతఁ, దాటః<br>స్థ్యాదనములఁ, బ్రాణభృత్తు। |
| | ౭॥ స్థిత్యదనాభ్యాంచ॥ | ఈశ్వరునకుఁ దాటస్థ్యమును జీవున | సాదుగ ద్యుభ్వోత శబ్దసంశ్రితుఁడగునే॥ |

| | | | |
|---|---|---|---|
| | | కుఁగర్మఫలభోక్తృత్వము నుండుటచేఁగూడ జీవుఁడు ద్యుభ్వాద్యాయతనము కాఁడు. | |
| ౨॥ భూమాధి॥ | ౮॥ భూమా సంప్రసాదాదధ్యుపదేశాత్॥ | "భూమాత్వేవ విజిజ్ఞాసితవ్యః" అనుచో భూమపదవాచ్యుఁడు సుషుప్తనికంటె నెక్కు వవాఁడనఁబడుటచే నతఁడు పరమాత్మయే. | సత్యామృతసుఖముఖ్య। శ్రుత్యుక్తగుణోపపత్తి, సుప్తాధ్యుపదే। శాత్యర్థత, * భూమపద। ప్రత్యేతవ్యంబుచూడ బ్రహ్మము సువ్వే॥ ౮, ౯ సూ॥ |
| | ౯॥ ధర్మోపపత్తేశ్చ॥ | సత్యత్వామృతత్వాది శ్రుత్యుక్త ధర్మముల కుపపత్తి కలుగుటవలన భూమపదార్థము బ్రహ్మమే. | * ఎచ్చటఁ గనవినఁ దెలియన్। నిచ్చలు వేఱొండులేక నిర్విషయంబా। యచ్చట సత్తును సుకము(ను)। నిచ్చలవిడినుండు; భూమ వేద్యము నిదియే। |
| ౩॥ అక్షరాధి॥ | ౧౦॥ అక్షర మంబరాంతధృతేః॥ | "కస్మిన్నుఖల్వాకాశ" ఇత్యాది శ్రుతియందక్షరశబ్దవాచ్యమున కాకాశాది సమస్తప్రపంచధారణము చెప్పఁబడుటవల | భూతాంతవ్యోమాదుల। నోతప్రోతములుగాఁగ నుగ్గించుట,ఖ। ద్యోతేందుశాసితృత, వీ। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | న నది బ్రహ్మమే కాని యోంకార ప్రధాన జీవులలో నెద్దియుఁగాదు. | తేతరభావతను, బ్రహ్మమే యక్షరమా॥ ౧౦, ౧౧, ౧౨ సూ॥ |
| | ౧౧॥ సాచ ప్రశాసనాత్॥ | సూర్యచంద్రాదుల నాకాశమందుండునట్లు నియమించిన యక్షరుఁడే యంబరాంతధారకుఁడు కావున నంబరాంతధృతి బ్రహ్మకర్మముగాని ప్రధానకార్యము కాదు. | |
| | ౧౨॥ అన్యభావవ్యావృత్తేశ్చ॥ | బ్రహ్మేతర=( ప్రధానజీవ ) ధర్మములకంటె విలక్షణ ధర్మము లక్షరునకుఁ జెప్పఁబడుటవలన నతఁడు పరమేశ్వరుఁడే. ఒండేని:—జీవునకుఁ బృథక్స్థితి లేదని శ్రుతి చెప్పుచుండుటవలనను, అక్షరశబ్దవాచ్యము బ్రహ్మమే. | |

| | | | |
|---|---|---|---|
| ౪॥ ఈక్షతికర్మాధి॥ | ౧౩॥ ఈక్షతి కర్మవ్యపదేశాత్సః॥ | “పరంపురుష మభిధ్యాయీత” యనుచోఁ బరపురుష శబ్దవాచ్యుఁ డీక్షణ క్రియాకర్మముగాఁ జెప్పఁబడుటవలన నతఁడు పరమేశ్వరుఁడేకాని హిరణ్యగర్భుడుఁ కాఁడు. | పరమగు నోంకారముచే।<br>స్మరియింపంబడు పరపురుషప్రఖ్యాతుం।<br>డరయ పరాత్పరుఁడగు నా।<br>పరమేశ్వరుఁడే యతండై ప్రజ్ఞేయుండున్॥ |
| ౫॥ దహరాధి॥ | ౧౪॥ దహరఉత్తరేభ్యః॥ | “అథ యదిద మస్మిన్బ్రహ్మపురే దహర”మ్మనుచో దహరున కుత్తర వాక్యములలోఁ జెప్పఁబడిన ధర్మములను బట్టి యతఁడు పరమాత్మయేకాని భూతాకాశ జీవులు కారు. | దహరాంభోజాంతస్థుం।<br>డహరహమున్ జీవగతిని, నఖిల జగద్భృ।<br>న్మహిమను, సర్వాశ్రయతన్,।<br>దహరార్థక ఖప్రసిద్ధి, ద్రష్టవ్యుఁడగున్॥<br>౧౪, ౧౫, ౧౬, ౧౭ సూ॥ |
| | ౧౫॥ గతిశబ్దాభ్యాం తథాహిదృష్టంలింగంచ॥ | దహరము చైతన్యరూపమగు ప్రాప్యస్థానమని చెప్పఁబడుటవలనను, శ్రుతియందు “బ్రహ్మలోక” శబ్దప్రయోగ ముండుటవలనను దహరశబ్దవాచ్యము బ్రహ్మమే. అటులనే శ్రుత్యంతరమునఁ గూడఁ గను | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము- | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | హ్మము కాదంటివేని నాదోషపరిహారమి దివరకే చెప్పఁబడినది. | |
| ౭॥ అనుకృత్యధి॥ | ౨౨॥అనుకృతేస్తస్యచ॥ | "నతత్ర సూర్యోభాతి * * * తమేవ భాంతమనుభాతిసర్వం తస్యభాసా సర్వమిదం విభాతి" యనుచో, 'తత్ర, తం, తస్య,' అనుపదములచే బోధింపఁబడినవాఁడు పరంజ్యోతియెకాని ప్రాకృత తేజస్సుకాదు. ఏలననఁగా వాని ననుసరించి సూర్య చంద్రాదులు ప్రకాశింపుచున్నారు. | ఏ తేజము ననుకృతిఁ బ్ర।<br>ద్యోతన జైవాతృకోడుహుతభుగ్విద్యు।<br>ద్వ్రాతము భాసిల్లెడు నా।<br>జ్యోతిర్మూర్తి పరుఁడె యను శ్రుతులున్<br>౨౨, ౨౩ సూ॥ (స్మృతులున్॥ |
| | ౨౩॥ అపిచ స్మర్యతే॥ | ఇటులనే భగవద్గీతయందు స్మరింపఁబడినది. | |

| | | | |
|---|---|---|---|
| ౮॥ శబ్దాధి॥<br>ఇం డై:—<br>దేవతాధి॥ | ౨౪॥ శబ్దాదేవ ప్రమితః॥ | "అంగుష్ఠమాత్రః పురుషః" అనుచో నంగుష్ఠమాత్రపరిమితితో బోధింపఁబడిన వాఁడు, వాక్యశేషమునఁ దెలుపఁబడిన సర్వనియంతృత్వధర్మముచేఁ బరమాత్మయె కాని జీవుఁడు కాఁడు. | అంగుష్ఠప్రమితుండై। యంగముతో సంగమొంది యొగపడు పురుఁ డంగారప్రభగల యా। (షం। మంగళకరమూర్తి పరుఁడె మదిభావింపన్॥<br>౨౪, ౨౫ సూ॥ |
| | ౨౫॥ హృద్యపేక్షయా తు మనుష్యాధికారత్వాత్॥ | వేదాంతశాస్త్రము మనుష్యుని నుద్దేశించి ప్రవర్తించినదగుటవలన వానిహృదయపరిమితిని బట్టి యీశ్వరునకంగుష్ఠమాత్రపరిమితి చెప్పఁబడియె. | |
| ౯॥ తదుపర్యధి॥ | ౨౬॥ తదుపర్యపి బాదరాయణస్సంభవాత్॥ | మనుష్యులకంటెఁ బైనున్న దేవతలకును మోక్షాపేక్ష కలిగియుండుటవలన వారికిని వేదాంతశాస్త్రాధికారము కలదని బాదరాయణముని తలంచుచున్నాఁడు. | బహుదేహ స్వీకరణో। న్నహిమముగల భాసుర వసుమఖవమరుద్ధ్యహుతవహులకున్ మోక్షము। (త్వా। విహితంబై యుంట బ్రహ్మవిద్యకుఁ బా (తుఁ)లే॥<br>౨౬, ౨౭ సూ॥ |
| | ౨౭॥ విరోధః కర్మణీతి | యజ్ఞాదికర్మములయందు వైరుధ్యము | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | చేన్నానేక ప్రతిపత్తేర్దర్శనాత్॥ | కలుగునంటివేని నట్లుకాదు; ఏలననఁగా బహుదేహస్వీకరణ సామర్థ్యము దేవతలకుఁ గలదు. అట్లు శ్రుతియుఁ బ్రదర్శింపుచున్నది. | |
| | ౨౮॥ శబ్దఇతిచేన్నాతః ప్రభవా త్ప్రత్యక్షానుమానాభ్యాం॥ | వేదమందు దేవతాబోధకశబ్దముల కనిత్యత్వదోషము వచ్చునంటివేని నింద్రాదులా వేదానుగుణముగా సృజింపఁబడినవారగుటవలన నట్టిదోషము ప్రసక్తింప దు. ఈవిషయమున శ్రుతిస్మృతి ప్రమాణములు కలవు. | వేదంబులు నిత్యంబులు। వేదానుగుణప్రభవులు వృత్రఘ్నాదుల్। సాదృశ్యాకృతినామ వి। భేదవ్యక్తులును గల్పభేదములందున్॥ ౨౮, ౨౯, ౩౦ సూ॥ |
| | ౨౯॥ అతఏవచ నిత్యత్వం॥ | నియతాకృతిగల జగత్తు వేదశబ్ద ప్రభవమగుటవలననే వేదములకు నిత్యత్వము గ్రహింపఁదగినది. | |

| | | |
|---|---|---|
| 30॥ సమాననామరూపత్వా చ్చావృత్తా వప్యవిరోధో దర్శనాత్స్మృతేశ్చ॥ | మహాప్రళయము వచ్చినను, ఆప్రళయమునకుఁ బూర్వము పదార్థజాలమున కే నామరూపములుండెనో యట్టినామరూపములే నూతనసృష్టియందలి పదార్థములకుఁ గలుగుటవలనను, ఇట్లు శ్రుతి స్మృతులుకూడఁ జెప్పుచుండుటవలనను, వేదమునకు నిత్యత్వవిరోధము లేదు. | |
| 3ဂ॥ మధ్వాదిష్వసంభవా దనధికారం జైమినిః॥ | మధువిద్యలోనగు నుపాసనలయందు వస్వాదిదేవతల కుపాసనాయోగ్యత సంభవింపదు గావున, వారికి బ్రహ్మవిద్యాధికారము లేదని జైమినిముని తాత్పర్యము. | మధువిద్యాప్రముఖంబుల। కధికారము లేకయుంట నాదిత్యులకున్। మధుసన్నిభ పరవిద్యా। నధికారులు వారటంచునని జైమినియున్॥ |
| 3౨॥ జ్యోతిషిభావాచ్చ॥ | ప్రాకృతజ్యోతిర్మండలమందు సూర్యచంద్రశుక్రాంగారకాది శబ్దములకుఁ బ్రయోగముండుటవలన జ్యోతిశ్శబ్దవాచ్యులగు దేవతలకు బ్రహ్మవిద్యాధికారము లేదు. | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | ౩౩॥ భావంతు బాదరాయణో஽స్తిహి॥ | దేవతలకు మధువిద్యాధికారము లేకున్నను బ్రహ్మవిద్యాధికారయోగ్యత కలదు గావున వారికి బ్రహ్మజ్ఞానాధికార సద్భావమును బాదరాయణముని యూహించుచున్నాఁడు. కావునఁ బూర్వపక్షమయుక్తము. | మధువిద్యకుఁ గాకుండిన।<br>నధికారముసంభవించు నాదిత్యులకున్।<br>మధుతుల్యఫలద దహరా।<br>ద్యధిగమమునకంచు బాదరాయణుఁ డనియెన్॥ |
| ౧౦॥ అపశూద్రాధి॥ | ౩౪॥ శుగస్య తదనాదరశ్రవణాత్తదాద్రవణాత్సూచ్యతే హి॥ | ఈజానశ్రుతికి హంస లయ నాదరణ ద్యోతకములగు వాక్యముల వినుటవలన దుఃఖము కలిగెను. అట్లు కలిగినవెంటనే యతఁడు గురువును వేగముగాఁ బొందఁగా, గురువతని "శూద్రా" యని సంబోధించె. ఈసంబోధనముచే హంససంభాషణమువలనఁ బూర్వము జానశ్రుతికిఁగలి | శూద్రాయని రైక్వుండనె।<br>రాద్రతజానశ్రుతిని మరాళోక్తికృతో।<br>పద్రవ సూచనకై తుల।<br>శూద్రత్వముచేతఁ గాదు శోధింపంగన్॥ |

| | | |
|---|---|---|
| | గిన దుఃఖము సూచింపఁబడెఁగదా. | |
| ౩౫॥ క్షత్రియత్వ గతే శ్చోత్తరత్ర చైత్రరథేనలింగాత్॥ | జానశ్రుతి క్షత్రియుఁడను నిశ్చయముండుటవలనను, ఉత్తరశ్రుతివాక్యమందు క్షత్రియుఁడైన చైత్రరథునితో నతఁడు సంవర్గవిద్యాభ్యాసము చేసినట్లు చెప్పఁబడుట వలనను, జానశ్రుతి క్షత్రియుఁడు. | చైత్రరథసహాధ్యయనము।<br>క్షత్రియలింగంబుగాన జానశ్రుతి స।<br>త్క్షత్రియుఁడె బ్రహ్మవిద్యకుఁ।<br>జాతుర్ండచలాది దానాకరతోజ్జ్వలుఁడున్॥ |
| ౩౬॥ సంస్కార పరామర్శాత్తదభావాభిలాపాచ్చ॥ | బ్రహ్మవిద్యోపదేశాంగముగా గురుశిష్యోపనయనాదిసంస్కారములు చెప్పఁబడుటవలనను శూద్రునకట్టిసంస్కారయోగ్యత చెప్పఁబడక పోవుట వలనను శూద్రునకు బ్రహ్మవిద్యాధికారము లేదు. | విధివిహితకర్మబాహ్యత।<br>విధివచన[1] శ్రవణమనన విధురత జాబా।<br>ల్యధమత[2]ను బ్రహ్మవిద్యకు।<br>నధికారము సంభవింపదల శూద్రులకున్॥ |
| ౩౭॥ తదభావ నిర్ధారణేచ ప్రవృత్తేః॥ | జాబాలునికి జాతి శూద్రత్వము లేదని నిశ్చయించినపిమ్మటనే గౌతమఋషి యతని కుపనయనాది సంస్కారములు చేయ | |

(1) బ్రహ్మవాక్యములు=వేదములు.

(2) జాబాలికంటు జాతి సంస్కారాదిహీనత.

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | యత్నించుట వలన జాతిశూద్రునకు బ్రహ్మవిద్యాధికారము లేదు. | |
| | ౩౮॥ శ్రవణాధ్యయనార్థప్రతిషేధాత్స్మృతేశ్చ॥ | వేదశ్రవణాధ్యయనములును, తదర్థావబోధనమును శూద్రులకు నిషేధింపఁబడియుండుటవలనను, అటులనె స్మృతియుండుటవలనను, శూద్రులకు బ్రహ్మవిద్యాధికారము లేదు. | |
| ౧౧॥ కంపనాధిః | ౩౯॥ కంపనాత్॥ | ప్రాణుని భయమువలన సమస్తమును జలింపుచున్నట్లు చెప్పఁబడుటవలన నతఁడు పరమాత్మయే. | ఎవ్వని మహాభయమ్మున।<br>నవ్వాయుసఖార్క-వాసవానిలమృత్యుల్।<br>చివ్వునఁ గంపంబొందుదు। (లపన్॥<br>రవ్యృత్యనిలాశ్రయుఁడు పరాత్మయె త |
| ౧౨॥ జ్యోతిర్దర్శనా | ౪౦॥ జ్యోతిర్దర్శనాత్॥ | శ్రుతియందుఁ "బరంజ్యోతి" యని చె | నిరుపాధిక ప్రియాప్రియ। |

| | | | |
|---|---|---|---|
| | | ప్పఁబడినపదార్థమునకు బ్రహ్మధర్మములు ప్రదర్శింపఁబడుటచే నది భౌతిక తేజోవిశేషము కాదు. | విరహితనిత్యస్వరూపు విజ్ఞేయుని గా।<br>స్మరియింపు మఘవిదూరుని।<br>బరపురుషుని సంప్రసాదుఁ బరమజ్యోతిన్॥ |
| ౧౩॥ అర్థాంతరత్వాదివ్యపదేశాధి | ౪౧॥ ఆకాశోర్థాంతరత్వాదివ్యపదేశాత్ | “అకాశోహవై నామ” యను వాక్యమున నాకాశపదవాచ్యము నామరూపాత్మకమైన యాకాశాది ప్రపంచముకంటె భిన్నముగాను, అమృత స్వరూపముగాను జెప్పఁబడుటవలన నది బ్రహ్మమే. | నిర్వాహకుఁడెవ్వండీ।<br>సర్వవికృతనామరూపచయ జగమునకున్।<br>బర్వకొను నెవనియందది।<br>సర్వేశ్వరుఁడమృతుఁ డతఁడె సద్వ్యోమం(బున్॥ |
| ౧౪॥ సుషుప్త్యుత్క్రాంత్యధి॥ | ౪౨॥ సుషుప్త్యుత్క్రాంత్యోర్భేదేన॥ | “కతమ ఆత్మే” త్యాది ప్రకరణమున విజ్ఞానమయుని కంటె సుషుప్తియందును మరణమందును బరమేశ్వరుఁడు భిన్నుఁడుగా వ్యవహరింపఁబడుటవలన నీప్రకరణము పరమేశ్వరపరము. | నిద్రాప్రాణోత్క్రమణో।<br>పద్రవ భేదాపదేశ పత్యాదిపదో।<br>న్ముద్రితుఁడౌ విజ్ఞానము।<br>యద్రష్ట మహాత్ముఁ డజుఁడు హతపాప్ముం(డున్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | ౪౩॥ పత్యాదిశబ్దేభ్యః॥ | శ్రుతియందు "సర్వస్యాధిపతీ" త్యాది వాక్యమునఁ బత్యాదిశబ్దములుండుటచే నీప్రకరణము పరమేశ్వరపరము.<br><br>ఓం తత్సత్. | |

# బ్రహ్మసూత్రార్థసంగ్రహము.

## ప్రథమాధ్యాయము. చతుర్థపాదము.

కం॥ ఎంచెద నశబ్దు నజునిన్। బంచజనాధారు సర్వభవకారణు న ।
భ్యంచితవేద్యాత్మకునిం బ్ర। పంచాతీతప్రియతముఁ బ్రకృతిన్బరునిన్॥

| అధికరణములు. | సూత్రనులు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౧॥ఆనుమానికాధి॥ | ౧॥ ఆనుమానిక మప్యే కేషామితి చేన్నశరీరరూపకవిన్యస్తగృహీతే ర్దర్శయతిచ॥ | ప్రధానముకూడఁ గాఠకుల శాఖయందు "మహతఃపరమవ్యక్త" మ్మనుచో నవ్యక్తపదముచేఁ బ్రతిపాదింపఁ బడినదంటివేని నదిసరికాదు. "ఆత్మానం రథినంవిద్ధి శరీరం రథమేవచ" యనుపూర్వవాక్యమున రథరూపముగా వర్ణింపఁబడినశరీరమునే యిచట నవ్యక్తపదము బోధింపుచున్నది; మరియు నటులనె శ్రుతి ప్రదర్శింపుచున్నది. | అవ్యక్తపదము కఠమున।<br>నవ్యక్తమ్మనెడి యోజనన్ సూక్ష్మశరీ।<br>రవ్యపదేశకమై యన।<br>భివ్యంజిత నామరూపభేదముఁ దెల్పున్॥<br>౧, ౨ సూ॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | ౨॥ సూక్ష్మంతు తదర్హత్వాత్॥ | కారణశరీరమే యవ్యక్తాభిధేయము; ఏలననఁగా దాని కవ్యక్తాభిధానయోగ్యత కలదు. | |
| | ౩॥ తదధీనత్వాదర్థవత్ | ఈశ్వరాధీన మగుటవలన నవ్యక్తము ప్రయోజనకారి యగుచున్నది. | సదధీనంబై సార్థక।<br>మదియగుటన్; బ్రకరణాశ్రయార్థబలము (నన్।<br>సదమలుఁడగు ప్రాజ్ఞుండే।<br>విదితుఁడు గానుంట; సాంఖ్య విడనాడఁద (గున్॥<br>౩, ౫ సూ॥ |
| | ౪॥ జ్ఞేయత్వావచనాచ్చ॥ | జ్ఞేయమని చెప్పఁబడకపోవుటవలనను, అవ్యక్తము ప్రధానము కాదు. | |
| | ౫॥ వదతీచేన్న ప్రాజ్ఞోహి ప్రకరణాత్॥ | "నిచాయ్యతంమృత్యుముఖాత్ప్రముచ్యతే" యనుచో శ్రుతియవ్యక్తమును జ్ఞేయముగాఁ జెప్పుచున్నదంటివేని నది సరికాదు. ప్రకరణ సందర్భమువలన నందు జ్ఞేయుఁడుగాఁ జెప్పఁబడినవాఁడు ప్రాజ్ఞుఁడుగదా. | కాదవ్యక్తము కాపిల।<br>వాదాభిహిత ప్రధానపర, మది జ్ఞేయ।<br>త్వోదాహృతిలేమిన్ మహ।<br>దాదికమున్వలెఁ బరార్థ మనుసంధించున్॥<br>౪, ౨ సూ॥ |

| | | | |
|---|---|---|---|
| | ౬॥ త్రయాణామేవ చైవముపన్యాసః ప్రశ్నశ్చ॥ | మూఁడువిషయములను గూర్చియె ప్రశ్నములును బ్రత్యుత్తరములును శ్రుతియందుండుటచే శ్రుతిప్రతిపాద్యము ప్రధానముకాదు. | (1)<br>వ్యక్తావ్యక్తజ్ఞ జ్ఞా।<br>నోక్తిని బ్రశ్నోత్తరార్థయోగమ్మున న।<br>వ్యక్తమె జ్ఞేయంబనుటకు।<br>యుక్తి యొకింతయును లేదు యోజింపంగన్॥ |
| | ౭॥ మహద్వచ్చ॥ | "మహాంతంవిభుమాత్మాన" మిత్యాదివాక్యములలో మహచ్ఛబ్దమునకు సాంఖ్యతంత్రప్రసిద్ధార్థమెట్లు గ్రాహ్యము కాదో యటులనె యవ్యక్తమునకును గ్రాహ్యముకాదు. | |
| ౨॥ చమసాధి॥ | ౮॥ చమసవదవిశేషాత్ | "అజామేకాం లోహితశుక్లకృష్ణాం" అను శ్వేతాశ్వతరవాక్యమున నజాశబ్దము యజ్ఞపాత్రసముదాయబోధకమగు చమసశబ్దమువలెనె యనిర్దిష్టమగుటవలన నది ప్రధానపరమేయనంగిట్టదు. | చమసమువలె నవిశేష।<br>క్రమమొప్ప నజాపదంబు రహి తేజోబ।<br>న్నమయప్రకృతిని, దద్రూ।<br>పములోహితశుక్లకృష్ణపదములు దెల్పున్॥<br>౮, ౯ సూ॥ |
| | ౯॥ జ్యోతి రుపక్రమా | తేజోఽబన్నాత్మకమగు ప్రకృతియే | |

(1) ప్రపంచప్రధానపురుష జ్ఞానము.

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | తు తథాహ్యధీయ<br>త ఏకే॥ | యజాశబ్దవాచ్యము. అటులనేకదా సామ<br>శాఖీయులును గానము చేయుచున్నారు. | |
| | ౧౦॥ కల్పనోపదేశాచ్చ<br>మధ్వాదివ దవిరో<br>ధః॥ | అవ్యక్తమును మేకనుగా నుత్ప్రేక్షిం<br>చి యుపదేశించుటవలన సూర్యుని మధు<br>రూపముగాను వాక్కును గోరూపము<br>గాను పురుషుని నగ్నిరూపముగాను శ్రుతి<br>వర్ణించి యుపదేశించినట్లుగానె విరోధ<br>ము లేదు. | ఆదిత్యు దేవమధువుగ।<br>నాదహనున్బురుషుగ గిరన ధేగోవుంగా।<br>నాదేశించినరీతిన్।<br>గాదే యజకును బ్రధానకల్పన యొప్పున్॥ |
| ౩॥ సంఖ్యోపసం<br>గ్రహాధి॥ | ౧౧॥ నసంఖ్యోపసంగ్ర<br>హాదపి నానా భా<br>వాదతిరేకాచ్చ॥ | పంచవింశతి సంఖ్యాప్రతిపాదనమువ<br>లె శ్రుతియందు గన్పట్టినను అయిదయి<br>దులు లేక విడియుండుటవలనను, పంచ | ఐదైదులు సరిలేమియు।<br>మీదన్వస్తుద్వయంబు మిగులుంటను శా్రో॥<br>ణాదికమే యర్థంబై। |

| | | | |
|---|---|---|---|
| | | పంచ జనాతిరిక్తముగా మరి తెంహపదార్థములున్నట్లు శ్రుతి తెలుపుచుండుటవలనను సాంఖ్యమతము వైదికముకాదు. | సాదగు నల పంచపంచజనపదములకున్॥<br>౧౧, ౧౨ సూ॥ |
| | ౧౨॥ ప్రాణాదయోవాక్యశేషాత్॥ | శ్రుత్యుత్తరవాక్యమువలనఁ బ్రాణాదిపంచకము పంచజనశబ్దబోధ్యము. | |
| | ౧౩॥ జ్యోతిషైకేషామసత్యన్నే॥ | కాణ్వశాఖీయుల పాఠమున నన్నము లేకున్నను జ్యోతిఃపదార్థముతో పంచసంఖ్యాపూర్తి యగుచున్నది. | మాధ్యందినజనపఠిత।<br>స్వాధ్యాయస్థానుమానసాన్నశ్రుతి దృ।<br>ష్ట్యధ్యగతాన్నపదస్థా ।<br>నాధ్యుషితము జ్యోతియందు రల కాణ్వులన్॥ |
| ౪॥ కారణత్వాధి॥ | ౧౪॥ కారణత్వేన చాకాశాదిషు యథా వ్యపదిష్టోక్తేః॥ | ఆకాశాది భూత సృష్టియం దేలక్షణములుగల వస్తువు కారణముగాఁ జెప్పఁబడెనో యావస్తువే ప్రాణాది సృష్టులయందును గారణముగాఁ జెప్పఁబడుటవలన శ్రుతి గతిసామాన్యమునకు వైరుధ్యము లేదు. | ఆకాశాదికసృష్టికి ।<br>నేకారణ ముక్తము య్యో నిట నగ్నిముఖా।<br>నేకాకారక సృష్టుల ।<br>కాకారణముక్తమయ్యె నసదాకృతిగాన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాలు. |
|---|---|---|---|
| | ౧౫॥ సమాకర్షాత్॥ | "అసద్వా ఇదమగ్ర ఆసీత్త్" నుచో న<br>సచ్ఛబ్దమవ్యాకృత నామరూపాత్మక బ్ర<br>హ్మ ప్రతిపాదకమగుటవలన నది శూన్యప<br>రమొండె ప్రధానపరమొండె కాదు. కా<br>వునఁ గారణవిగానము లేదు. | శ్రుతిగతి విప్రతిషేధము।<br>కృతకంబులఁగూర్చిగాని కృతికర్తృపుర।<br>*సత్కృతమదిగా దవ్యక్త।<br>స్థితిగ బ్రహ్మమె యసదభిధేయంబరయన్॥ |
| ౫॥ జగద్వాచిత్వాధి॥ | ౧౬॥ జగద్వాచిత్వాత్ | "యస్యచైతత్కర్మ" యను వాక్యము<br>నఁ గర్మశబ్దము జగద్వాచక మగుటవ<br>లన వేదితవ్యుఁడు పరమేశ్వరుఁడే. | పురుషులకుఁ గర్తయెవ్వం।<br>డరయజగమ్మెవ్వనికర్మ మతఁ డీశ్వరుఁడే।<br>వరజీవప్రాణోదా।<br>హరణము జైమినితలంచెనన్యార్థముగాన్॥<br>౧౬, ౧౭, ౧౮ సూ॥ |
| | ౧౭॥ జీవముఖ్య ప్రాణ<br>లింగా న్నేతిచే త్త<br>ద్వ్యాఖ్యాతం॥ | శ్రుతియందు జీవునకును ముఖ్యప్రాణ<br>మునకునుగూడ లింగములుండుటవలనఁ బ్ర<br>కరణప్రతిపాద్యుఁడు పరమాత్మకాఁడంటి | * సత్కృతమద్దిగాదు, బ్రహ్మ।<br>వ్యతిరిక్తముగా దసత్పదార్థం బరయన్॥ |

| | | | |
|---|---|---|---|
| | | వేని నావాద మిదివఱకే పరిహరింపఁబడినది. | |
| | ౧౮॥ అన్యార్థంతు జైమినిః ప్రశ్న వ్యాఖ్యానాభ్యామపి చైవమేకే॥ | శ్రుతియందలి ప్రశ్నోత్తరముల వలన జీవప్రాణోదాహరణము బ్రహ్మప్రతిపత్త్యర్థమని జైమిని తలంచుచున్నాఁడు. మఱియు నీయర్థమునే వాజసనేయులును జెప్పుచున్నారు. | |
| ౬॥ వాక్యాన్వయాధి॥ | ౧౯॥ వాక్యాన్వయాత్ | పూర్వోత్తర వాక్యసమన్వయమువలన మైత్రేయీ బ్రాహ్మణప్రతిపాద్యుఁడు పరమేశ్వరుఁడే కాని జీవుఁడు కాఁడు- | ఆత్మద్రష్టవ్య శ్రుతి।<br>నాత్మపదంబు పరమాత్మ కభిధగనయి జీ।<br>వాత్మపరాత్మలకు నభే।<br>దాత్మత్వము సంఘటించు నన్వయఫణితిన్॥ |
| | ౨౦॥ ప్రతిజ్ఞాసిద్ధేర్లింగ మాశ్మరథ్యః॥ | "ఆత్మని విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి" యను ప్రతిజ్ఞాసిద్ధికి, నాత్మద్రష్టవ్యత్వోపదేశము సాధకమై యున్నదని యాశ్మరథ్యాచార్యుఁడు తలంచుచున్నాఁడు. | ప్రతినగతి కాశ్మరథ్యుఁడు।<br>శ్రుతిలింగంబనియె; నౌడులోమివిముక్తా।<br>త్మతకనె నది; బ్రహ్మవ।<br>స్థితికనియెన్ గాశకృత్స్నధీరాగ్రణియున్॥<br>౨౦, ౨౧, ౨౨ సూ॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | ౨౧॥ ఉత్క్రమిష్యత ఏవంభావా దిత్యౌడులోమిః॥ | ముక్తిని బొందఁబోవు జీవున కట్టి బ్రహ్మైక్యభావ ముండుటవలన జీవద్రష్టవ్యత్వోపదేశము చేయఁబడెనని యౌడులోమిముని యోజింపుచున్నాఁడు. | |
| | ౨౨॥ అవస్థితేరితి కాశకృత్స్నః॥ | బ్రహ్మమే జీవరూపముగా నుండుటవలన జీవోపక్రమణ ముపపన్నమని కాశకృత్స్నాచార్యుఁడు భావింపుచున్నాఁడు. | |

సీ॥ ఆత్మ మే ద్రష్టవ్య మనునుపదేశంబు పలువిధంబుల నుపపన్నమయ్యెఁ।
బ్రతినసిద్ధిని జేయు పరమలింగంబంచు నాశ్మరథ్యుఁడు దానిననువదించె।
సంప్రసాదుని బొందు స్వస్వరూపస్థితి, నలరుచునదియనె నౌడులోమి।
బ్రహ్మాత్మభావంబుఁ బ్రకటించునని తెల్పెఁ, గాశకృత్స్నుఁడు తత్త్వకలితుఁడగుచుఁ॥
తే॥ గీ॥ కారణావస్థలో మోక్షకాలమునను,। సమయభేదంబు లేకుండ సర్వదశల।
నైక్యసిద్ధిని జెప్పి రాయార్యులెల్లఁ। గాశకృత్స్నుని మతమిందు గ్రాహ్యతమము॥
౨౦, ౨౧, ౨౨ సూ॥

| | | | |
|---|---|---|---|
| ౭॥ ప్రకృత్యధి॥ | ౨౩॥ ప్రకృతిశ్చ ప్రతిజ్ఞాదృష్టాంతానుపరోధాత్॥ | "యేనాఽశ్రుతం శ్రుతం భవతీ" త్యాది శ్రుతియందలి ప్రతిజ్ఞాదృష్టాంతములకు విరోధము లేకుండుటవలన జగదుపాదానకారణముకూడ బ్రహ్మమే. | ప్రతినయు దృష్టాంతంబును। ("తదై<br>ప్రతికూలత లేకయుంటఁ బ్రకృతియును;<br>క్షత" యనుటనిమిత్తంబును,।<br>ద్వితయాత్మక హేతువగుచు వెలసె నొకం<br>౨౩, ౨౪ సూ॥ (డే॥ |
| | ౨౪॥ అభిధ్యోపదేశాచ్చ॥ | "తదైక్షత" యని యభిధ్యానపూర్వక సృష్టి శ్రుతులయం దుపదేశింపఁ బడియుండుటవలన బ్రహ్మమే నిమిత్తకారణముకూడనై యున్నది. | |
| | ౨౫॥ సాక్షాచ్చోభయామ్నానాత్॥ | ప్రత్యక్షముగాఁ బ్రపంచోత్పత్తిలయములు బ్రహ్మమువలననె కలుగుచున్నవని యుపదేశింపఁబడుటవలన బ్రహ్మమే జగదుపాదానకారణము. | మఱియు:—<br>జగదుత్పత్తిలయంబులు। (న్నే।<br>భగవంతునినుండె యగుట, బ్రహ్మము త<br>జగదాకృతిగాఁ గలచుట,। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహతాత్పర్యము. | అధికరణార్థకందమాల. |
| --- | --- | --- | --- |
| | ౨౬॥ ఆత్మకృతేః పరిణామాత్॥ | "తదాత్మానగ్ంస్వయమకురుత" యనుచో బ్రహ్మము తన్నుఁ దానే ప్రపంచరూపముగాఁ జేసికొనినట్లు చెప్పఁబడుటవలనను, "సచ్చత్యచ్చాభవత్" అనుచో బ్రహ్మమే వియదాదిప్రపంచముగాఁ బరిణమించినట్లుపదేశింపఁబడుటవలనను, బ్రహ్మమే జగదుపాదానకారణము. | నిగమములన్ యోనిసంజ్ఞ నెలకొని యుంపూర్వపద్యముతో నన్వయము. (టన్॥* ౨౫, ౨౬, ౨౭ సూ॥ |
| | ౨౭ యోనిశ్చహిగీయతే | "యద్భూతయోని" మిత్యాదిశ్రుతులలో బ్రహ్మము జగదుపాదానమని గానముచేయఁబడుటవలనఁగూడ నదియె యుపాదానకారణము. | |

* తే॥ గీ॥ సృష్టిసంహారములు బ్రహ్మకృతములగుట।
బ్రహ్మమాత్మనె జగముగాఁ బరిణమింపఁ।
జేసికొనిభూతయోనినాఁ జెలగి యుంట।
నుభయకారణతయు దానికుచితమగును॥

| | | | |
|---|---|---|---|
| ౮॥ సర్వవ్యాఖ్యా తాధి॥ | ౨౮॥ ఏతేనసర్వే వ్యాఖ్యాతాః వ్యాఖ్యాతాః॥ | ప్రధానవాదనిరాకరణముచేతనేతత్సదృశములగు నితరమతములను శ్రుతివిరుద్ధములనినిరూపింపఁబడినది. "వ్యాఖ్యాతాః" అను ద్విరుక్తి యధ్యాయపరిసమాప్తిద్యోతనార్థము. | కాపిలవాదహతిన్ స ర్వాపవ్యాఖ్యాహతియయి యవిభిన్ననిమిత్తోపాదానక కారణ మాపరమాత్మయ యటంచుఁ బ్రాప్తంబ య్యెన్॥ |

ఓం తత్సత్.

# బ్రహ్మసూత్రార్థసంగ్రహము.

## ద్వితీయాధ్యాయము. ప్రథమపాదము.

కం॥ స్మృతిబోధ్యయోగబాహ్యా। ద్భుతలక్షణు శిష్టనుతు నభోక్తననన్యా।
న్నితరాధికు నుపసంహా। రతంత్ర నిరపేక్షు నెంతు రహి నిరవయవున్॥

కం॥ సర్వోపేతాదర్శితు। నుర్వీపవిలాసవత్ప్రయోజనవంతున్।
నిర్వైషమ్యకృపాయుతు। సర్వసుధర్మోపపన్ను సంభావింతున్॥

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహతాత్పర్యము. | అధికరణార్థకందమాల. |
|---|---|---|---|
| ౧॥ స్మృత్యధి॥ | ౧॥ స్మృత్యనవకాశదోషప్రసంగఇతి చేన్నాన్యస్మృత్యనవకాశదోషప్రసంగాత్॥ | ప్రధానమునకు జగత్కారణత్వము నంగీకరింపనిచో సాంఖ్యాది స్మృతుల కప్రామాణ్యదోషము ప్రసక్తించు నంటివేని నీవాదము యుక్తము కాదు. ఏలనన బ్రహ్మమునకు జగత్కారణత్వమునంగీకరింపనిచో శ్రుతి సమ్మతములగు మన్వా | *స్మృత్యనవకాశ దోషము। ప్రత్యాసన్నమగు నన్నఁబాడిగొయన్యా। స్మృత్యనవకాశ దోషము। ప్రత్యాసన్నమయి శ్రుతికిఁ బ్రతికూల మగున్॥ |

| | | | |
|---|---|---|---|
| | | దిస్మృతుల కప్రామాణ్యప్ర దోషము ప్రసక్తించును. | ❊కపిలస్మృతికప్రామా<br>ణ్యప్రదోషము సంభవించుననినన్ మన్వా<br>దిపరస్మృత్యప్రామా<br>ణ్యప్రదోషము పొసఁగఁగానది యుక్తంబే॥ |
| | ౨॥ ఇతరేషాంచాను పలబ్ధేః॥ | ప్రధానేతరతత్త్వములకు శ్రుతిస్మృతులయం దుపలబ్ధి లేకపోవుటవలన సాంఖ్యస్మృతి యప్రామాణికము. | |
| ౨॥ యోగ ప్రత్యుక్త్యధి॥ | ౩॥ ఏతేనయోగః ప్రత్యుక్తః॥ | ప్రధానవాదనిరాకరణముచేఁ దత్సదృశమగు యోగమతము కూడనిరాకరింపఁబడియె. | శ్రుతిబాహ్యతచే సాంఖ్య<br>స్మృతి ప్రత్యాఖ్యాతమగుట సృష్టిన్దత్తు<br>ల్యతచేనొప్పెడు యోగ<br>స్మృతియును బ్రత్యుక్తమయ్యె శిథిలార్థం (బై॥ |
| ౩॥ నవిలక్షణత్వాధి॥ | ౪॥ నవిలక్షణత్వాదస్య తథాత్వంచశబ్దాత్॥ | కారణరూపమైన బ్రహ్మముకంటెఁ గార్యరూపమైన ప్రపంచము విలక్షణముగానుండుటవలన నీప్రపంచమునకు బ్రహ్మము కారణము కాదు. అట్టివైలక్షణ్యము "విజ్ఞానంచావిజ్ఞానంచ" ఇత్యాది శ్రుతులవలనఁ దెలియఁబడుచున్నది. ఇట్లని తార్కికులపూర్వపక్షము. | కారణవైలక్షణ్యావి<br>కారప్రభవోక్త దోషకలితముకాదా<br>పూరుష నఖరోమాదుల<br>సారెకుదృశ్యంబులట్టి జన్మములరయన్॥<br>౪, ౫, ౬ సూ॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | ౫॥ అభిమాని వ్యపదేశస్తువిశేషానుగతిభ్యామ్ | పూర్వోదాహృత శ్రుతులయందుఁ జేతనాచేతన ప్రవిభాగ విశేషముండుటవలనను, శ్రుత్యంతరమందటులనే విభాగము బోధింపఁబడియుండుట వలనను, బృథివ్యాదిభూతాభిమానిదేవతలకే "మృదబ్రవీత్" "తత్తేజఐక్షత" యిత్యాదివాక్యములఁజేతన వ్యాపారముబోధింపఁబడియెఁగాని జడమాత్రమునఁ జేతన లింగములేదని మరల పూర్వపక్షము. | |
| | ౬॥ దృశ్యతేతు॥ | సి॥ కారణముకంటె విలక్షణమగు కార్యోత్పత్తి లోకమున నఖరోమాదులయందును వృశ్చికమశక మత్కుణాదులయందును దృశ్యమగు చుండుటచేఁ బూర్వపక్షమయుక్తము. | |

| | | |
|---|---|---|
| ౭॥ అసదితిచే న్న ప్రతి షేధమాత్రత్వాత్॥ | సి॥ ప్రపంచము బ్రహ్మకార్యమనినచో బ్రహ్మవిరుద్ధ ధర్మములుగల ప్రపంచము సోత్పత్తికిఁ బూర్వము బ్రహ్మమునందుం డెనని చెప్పఁగిట్టదుగాన వేదాంతమతము న నసద్వాదాపత్తుకలుగునంటివేని నదియు క్తముకాదు. ఏలననఁగానీప్రపంచమునకుఁ గాలత్రయమందును గారణాతిరిక్తముగ స్వతంత్రస్థితియే లేదు. | చైతన్యాత్మబ్రహ్మము।<br>చేతనరూపప్రపంచసృష్టి ఘటింపన్।<br>హేతువననసద్వాదా।<br>పాతమెటుఁ? దదన్యకార్యభానమె లేమిన్॥ |
| ౮॥ అపీతౌ తద్వత్ప్రసంగాదసమంజసమ్॥ | పూ॥ సత్కార్యవాదసిద్ధ్యర్థమై కార్యకారణానన్యత్వము నంగీకరించినచోఁ బ్రళయమున వికారాది దోషములు బ్రహ్మమునకుఁ బ్రసక్తించుటచే వేదాంత మతమయుక్తము. | |
| ౯॥ నతుదృష్టాంత భావాత్॥ | ప్రధ్వంసితమగు ఘటాదికము తత్కారణమగు మృదాదికముతో లీనమైనపుడు దానినెట్లు చెరుపుటలేదో యటులనె ప్రళయ | ఘటకటకాదివికారము।<br>లెటులన్ మృజ్జాతరూప హేతు స్థితిన్।<br>దటమటగాఁగావింపవా। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము- | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | మందు జగత్తుస్వకారణమున లీనమైనపుడు దానిని జెరుపఁజాలదు గావునఁ బూర్వపక్షమయుక్తము. | యటులన్ జగమాత్మఁజెరుప దప్యయమం<br>౮, ౯ సూ॥ దున్॥ |
| | ౧౦॥ స్వపక్ష దోషా చ్చ॥ | ప్రతిపక్షైక దేశులగుసాంఖ్యులమతమున నీదోషముండుటవలనఁగూడ నౌపనిషద దర్శనమసమంజసమనఁగట్టదు. కార్యసత్యత్వవాదులగు నైయాయిక, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంసకులమతమున నీదోషమంటునుగాని కార్యమిథ్యాత్వవాదులగు వేదాంతులమతమున నీదోషమంటదు. | అసమంజసమనఁజనదీ। (దుల్।<br>యసదృశ వేదాంతమతము నల సాంఖ్యా<br>పసనుగస్వపక్షమందే।<br>ప్రసరించుటస్వోక్తదోషబాధలరయఁగన్॥ |
| | ౧౧॥ తర్కాప్ర తిష్ఠానా దప్యన్యథా నుమేయమితిచేదేవ | తర్కముయొక్క- యస్థిరతవలనఁగూడ స్వపక్షదోష మనివార్యమై యౌపనిషదదర్శనము సమంజసమగు- ఆయుపరీక్షితత్వము | శ్రుత్యనుగృహీతతర్కమె।<br>ప్రత్యేతవ్యంబు మోక్షపథదర్శకమున్।<br>వ్యత్యాసాస్పదపూరుష। |

| | | | |
|---|---|---|---|
| | మప్యవిమోక్షప్రసంగః | తగలకుండునటుల సాంఖ్య తర్కస్వరూపము యోజింపఁదగిన దంటివేని నన్నితర్కములకువలెనే సాంఖ్య తర్కమునకును, అప్రతిష్ఠాన మలంకారమగుటచే దానివలన మోక్షప్రాప్తి కాఁజాలదు. | మత్యనుసారోక్తతర్కమాత్రాద్ధ్రువతన్॥ |
| ౪॥ శిష్టాపరిగ్రహాధి॥ | ౧౨॥ ఏతేనశిష్టాఽపరిగ్రహాఅపివ్యాఖ్యాతాః॥ | ప్రధాన కారణవాద నిరాకరణముచేతనే శిష్టులచేఁ బరిగ్రహింపఁబడనియణ్వాదికారణవాదములును నిరసింపఁబడినవి. | శిష్టాపరిగ్రహత నప।<br>కృష్టములగు నాకణాదకృతవాదంబుల్।<br>నష్టములగుఁ గపిలమత।<br>భ్రష్టత, నిటెయన్యవేదబాహ్యమతంబుల్॥ |
| ౫॥ భోక్త్రాపత్త్యధి॥ | ౧౩॥ భోక్త్రాపత్తే రవిభాగశ్చేత్స్యాల్లోకవత్॥ | బ్రహ్మమును జీవప్రపంచములునభిన్నములైనచో భోక్తృభోగ్యబ్రహ్మ విభాగములేకపోవునుగాన బ్రహ్మకారణవాదమయుక్తమంటివేని, నిదియొకదోషముకాదు. సముద్రమున ఫేనవీచీతరంగాదులవలె బ్రహ్మమున భోక్తృభోగ్య విభాగము కలుగుచున్నది. | భోక్తృజగద్బ్రహ్మభే।<br>దోక్తిన్ భోక్తృత్వ మాత్మకొదవెడిననని।<br>ర్యుక్తికమౌసిద్ధించు వి।<br>భక్తత పాథోధిఫేనభంగాదిగతిన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౬॥ ఆరంభణాధి॥ | ౧౪॥ తదనన్యత్వ మారంభణశబ్దాదిభ్యః॥ | "వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవసత్య" మ్మనుశ్రుతియందలి యారంభణాది శబ్దములవలనఁ (అనఁగా నసత్యత్వబోధక శబ్దములవలన) గారణమగు బ్రహ్మముకంటెఁ గార్యమగు జగత్తునకభిన్నత్వము తెలియఁబడుచున్నది. | ఆరంభణ శబ్దాదులఁ,। గారణభావోపలబ్ధిఁ, గార్యస్థితి, నా। కారాంతరసంప్రాప్తి, వి। కారము తద్దేత్వనన్యగతికం బరయన్॥ ౧౪ మొ ౧౭ సూ॥ |
| | ౧౫॥ భావేచోపలబ్ధేః। | కారణ భావమందే కార్యోపలబ్ధియుండుటవలనను దదనన్యత్వము సిద్ధమగుచున్నది. | |
| | ౧౬॥ సత్త్వాచ్చావరస్య | "సదేవేదమగ్రఆసీ" త్తనుచోఁగార్యరూపమైన నీప్రపంచమునకు స్వోత్పత్తికిఁ బూర్వముకారణరూపముగా స్థితి యుండుటవలనను గార్యకారణములనన్యములు. | |

| | | |
|---|---|---|
| ౧౭॥ అసద్వ్యపదేశాన్నేతిచేన్న, ధర్మాంతరేణ వాక్య శేషాత్॥ | "అసదేవేదమగ్ర ఆసీ" త్తనుచో సృష్టికిఁ బూర్వమసద్వ్యవహారముండుటవలననప్పుడు కార్యమునకు సత్త్వములేదంటివేని నదియుక్తముకాదు. శ్రుత్యుత్తరవాక్యమువలన రూపాంతరముతో ననఁగానవ్యక్తస్వరూపముతో సృష్టికిఁ బూర్వమదియున్నట్లు బోధింపఁబడియె. | |
| ౧౮॥ యుక్తేశ్శబ్దాంతరాచ్చ॥ | "దధిఘటరుచకాద్యర్థియగువానిచే నా వస్తువులకుఁ బ్రతినియతకారణములగుక్షీర మృత్తికాసువర్ణాదులే సంగ్రహింపఁబడుచుండుటచేఁ గార్యము కారణమునందభిన్న సత్తాక"మనుయుక్తివలనను, "సదేవేదమగ్రఆసీ" త్తను శ్రుత్యంతరమువలనను, గార్యసత్త్వమును గారణానన్యత్వమును సిద్ధింపుచున్నవి. | దధిఘట రుచకాద్యర్థికి।<br>విధితప్రతినియత హేతువిచయముగా నన్।<br>బ్రథితముతదనన్యత్వం।<br>బధీతమివ్విధముగానె యన్యశ్రుతిలోన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | ౧౯॥ పటవచ్చ॥ | సంవేష్టితప్రసారిత పట న్యాయమునఁ గార్యమగు జగత్తుకారణమగు బ్రహ్మము కంటెననన్యము. | సంవేష్టితప్రసారణ।<br>సంవర్థితపటముభంగి జగదీశ్వరులున్।<br>సంవేద్యులభిన్నులుగా।<br>సంవహ నానాత్వమువలెఁ జను నాత్మగ(తుల్॥<br>౧౯, ౨౦ సూ॥ |
| | ౨౦॥ యథాచప్రాణాదిః॥ | ఒకటేవాయువెట్లు పంచవృత్తులు కలదగుచున్నదో యటులనెయొకటగు బ్రహ్మము నానాత్వమును బొందుచున్నది. | |
| ౭॥ ఇతర వ్యపదేశాధి॥ | ౨౧॥ ఇతర వ్యపదేశాద్ధితాకరణాదిదోషప్రసక్తిః॥ | పూ॥ జీవునకు బ్రహ్మాభిన్నత్వోపదేశమువలన (లేక బ్రహ్మమునకే జీవత్వవ్యవహారమువలన) సృష్టియందు హితాకరణాహితకరణ దోషములుప్రాప్తించును. | ఇతరాభేదవ్యపదే।<br>శతనుహితాకరణ దోషసంగమగుననన్।<br>ద్వితనిర్దిష్టతనీశుం।<br>డతిశయితుఁడుగల్గు సర్వమశ్మాదివలెన్॥<br>౨౧, ౨౨, ౨౩ సూ॥ |
| | ౨౨॥ అధికంతు భేదనిర్దేశాత్॥ | ఈశ్వరునికంటె జీవుఁడుభిన్నుఁడని వ్యవహారదశయందు నిర్దేశింపఁబడియుండుట | |

| | | | |
|---|---|---|---|
| | | వలన జీవునికంటె నీశ్వరుఁడధికుఁడు. కావునఁబూర్వోక్త మయుక్తము. | |
| | ౨౩॥ అశ్మాదివచ్చతదనుపపత్తిః॥ | ఒక్కటే యగుపృథివికి మణిసూర్యకాంతపాషాణాది వైచిత్ర్యముకలుగుచున్నట్లుగానె యఖండైక బ్రహ్మమునకు జీవేశ్వర ప్రపంచ భేద వైచిత్ర్యము గలుగుచున్నది. కావునఁబరపరికల్పిత దోషానుపపత్తి కలుగుచున్నది. | |
| ౮॥ ఉపసంహారదర్శనాధి॥ | ౨౪॥ ఉపసంహారదర్శనాన్నేతిచేన్నక్షీరవద్ధి॥ | కార్యోత్పత్తికిఁబూర్వముసామగ్రీసంగ్రహము లోకమున దృశ్యమగుచుండుటవలనఁ బ్రపంచ మీశ్వర కృత్యమను ప్రతిజ్ఞ యుక్తముకాదంటివేని నీవాదమయుక్తము. పాలుసహజముగా దధియగుట ప్రసిద్ధము గదా! | పరికరములు లేకున్నను।<br>బరమాత్మకమేయ మైజబలమునవచ్చున్।<br>బరిణామితపాలకువలె।<br>బరగున్ దేవాదిసృష్టివలెఁ దత్సృష్టుల్॥<br>౨౪, ౨౫ సూ॥ |
| | ౨౫॥ దేవాదివదపిలోకే॥ | ప్రపంచమందు దేవఋషి పితృవర్గము | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | వలెనె బ్రహ్మమునకు విచిత్రనిర్మాణశక్తి కలదు. | |
| ౯॥ కృత్స్న ప్రసక్త్యధి॥ | ౨౬॥ కృత్స్నప్రసక్తిర్నిరవయవత్వశబ్దకోపోవా॥ | పూ॥ బ్రహ్మము నిరవయవమగుటచే యావద్బ్రహ్మమును జగత్తుగాఁ బరిణమించినదని ప్రసక్తింపుచున్నది. (ఇట్లయినచో మూలోచ్ఛేద ప్రసక్తియు ద్రష్టవ్యత్వోపదేశానర్థక్యమును గలుగును; ఈవిరోధపరిహారార్థమై బ్రహ్మము సావయవమని చెప్పినచో) బ్రహ్మము నిరవయవమని చెప్పు శ్రుతికి విరోధముకలుగును. | నిరవయవంబనఁ గృత్స్నవి। పరిణామాపత్తి రూపబాధయొదవుఁద। త్పరిహృతికై యన్యంబన। నిరవయవత్వాది శబ్దనిరసనమెసఁగున్॥ |
| | ౨౭॥ శ్రుతేస్తుశబ్దమూలత్వాత్॥ | వికారాత్మక ప్రపంచ వ్యతిరేకముగా బ్రహ్మమున కవస్థానమును జెప్పు శ్రుతియుండుటవలనఁ గృత్స్నప్రసక్తిదోషము | భూతాదికపాదశ్రుతి। భాతిన్గృత్స్న పరిణామబాధాపగమం। బైతగునిరవయవంబే। |

| | | |
|---|---|---|
| | తగలదు. మఱియు, నిరవయవబ్రహ్మమే జగత్కారణమను విషయము వేదప్రమాణముకలదగుటవలన సావయవత్వకల్పనయందుఁజెప్పబడిన నిరవయవత్వ శబ్ద కోపము సంభవింపదు. కావునఁ బూర్వపక్షములు యుక్తములుకావు. | భూతనిదానంబు శబ్దమూలంబిదియన్॥ |
| ౨౮॥ ఆత్మనిచైవంవిచిత్రాశ్చహి॥ | ఏకారణమువలన నీప్రకారము గానె (స్వస్వరూపముచెడకయె) జీవునియందును (స్వప్నసాక్షియందును) విచిత్రసృష్టులుదృష్టములగుచున్నవో యటులనె స్వరూపానుపమర్దములేకయె యొక్కటగుబ్రహ్మమునందు విచిత్రాకారసృష్టి కలుగుచున్నది. | నిజరూపాక్షుతి శుక్తిన్।<br>రజతముభాసిల్లుభంగి బ్రహ్మమునందె।<br>ల్లజగంబులు భాసిల్లెడు।<br>నిజమగునిటు చిత్రసృష్టి నెరినాత్మలకున్॥ |
| ౨౯॥ స్వపక్షదోషాచ్చ | ప్రధానాణువాదములయందు దోషములుండుటవలనను నిరవయవబ్రహ్మమె జగత్తునకు వివర్తోపాదాన కారణమని స్థిరపడుచున్నది. | పరమతము దోషయుక్తము।<br>పరుఁడు వివర్తప్రకృతి ప్రపంచంబునకున్।<br>బరికింపనతఁడొకింతయుఁ।<br>బరిణామప్రకృతి కాఁడుపరుఁను రీతిన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహతాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౧౦॥ సర్వోపేతాధి॥ | ౩౦॥ సర్వోపేతాచ తద్దర్శనాత్॥ | సృష్టికర్త్రియగు పరదేవతయనఁగా బరమాత్మ సర్వశక్తి సహితుఁడని శ్రుతిప్రదర్శింపుచుండుటచే విచిత్రప్రపంచకరణసమర్థమగు మాయకు వాఁడాశ్రయుఁడు. | సర్వోపేతుండగుటను। సర్వేశ్వరుఁ డెట్టికరణ సముదయము జగన్నిర్వాహముకై కోరక। సర్వార్థంబులను జేయుజ్ఞానేచ్ఛలతోన్॥ ౩౦, ౩౧ సూ॥ |
| | ౩౧॥ వికరణత్వాన్నేతిచేత్తదుక్తం॥ | శరీరాదిసాధనములు లేకపోవుటవలన బ్రహ్మము జగత్కారణము కాఁజాలదంటివేని నాదోష పరిహార మిదివరకే చెప్పఁబడియె. | |
| ౧౧॥ ప్రయోజనవత్త్వాధి॥ | ౩౨॥ నప్రయోజన వత్త్వాత్॥ | పూ॥ ప్రవృత్తులు ప్రయోజనవిశిష్టములగుటవలనఁ బరమాత్మ జగత్కర్త్తయై యుండఁజాలదు. | లోకమునవ్యర్థవృత్తులు। లేకుండుట తథ్యమైన లీలార్థంబై। లోకేశుఁడు చెలఁగెడు భూ। లోకేశులక్రీడరీతి లోలతలేమిన్॥ ౩౨, ౩౩ సూ॥ |

| | | | |
|---|---|---|---|
| | ౩౩॥ లోకవత్తు లీలా కైవల్యం॥ | లోకమునం బ్రభువుల క్రీడా విహారాదులవలెనే యీశ్వరసృష్టి లీలామాత్రప్రయోజనము కలది. కావునం బూర్వపక్షమయుక్తము. | |
| ౧౨॥ వైషమ్య నైర్ఘృణ్యాధి॥ | ౩౪॥ వైషమ్య నైర్ఘృణ్యే, న, సాపేక్షత్వాత్తథాహిదర్శయతి॥ | జీవధర్మాధర్మాపేక్ష యుండుటవల నంబాక్షిక నిర్దయత్వము లీశ్వరునకుం బ్రసక్తింపవు. అటులనేకదా శ్రుతియుం జెప్పుచున్నది. | వైషమ్యనిర్ఘృణత్వము। లీషణ్మాత్రమును జెందవీశ్వరు, దోషా। దోషాపేక్షనులయ్యావి। యాషడనాదుల నవిద్యయన్నింటికిగూర్చున్॥ ౩౪, ౩౫, ౩౬ సూ॥ |
| | ౩౫॥ నకర్మావిభాగాదిచేన్నానాదిత్వాత్॥ | వైచిత్ర్యహేతువగు విభాగములేకపోవుటవలన సుకృతదుష్కృత కర్మము విషమసృష్టికిం గారణమై యుండం జాలదంటివేని నాదోషము ప్రసక్తింపదు. ఏలననంగా సంసారము నాది. | |
| | ౩౬॥ ఉపపద్యతే చాప్యుపలభ్యతేచ॥ | • సంసారమునకనాదిత్వముపపన్నముగుచున్నది; మఱియుం బ్రమాణసిద్ధముగుచున్నది | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| ౧౩॥ సర్వధర్మోపపత్త్యధి॥ | ౩౭॥ సర్వధర్మోపపత్తేశ్చ॥ | సర్వజ్ఞత్వ,సర్వశక్తిత్వ, మహామాయిత్వాదిజగత్కారణ ధర్మములన్నియు బ్రహ్మమందు పపన్నములగుటవలన నౌపనిషదదర్శనము సమంజసము. | గుణరహితంబగు బ్రహ్మము। గుణవంతంబగు ప్రపంచకోటికిఁబీజం। బనఁదగు, సర్వజగత్కా। రణతాధర్మోపపత్తి రహినందుంటన్॥ |

ఓం తత్సత్.

## బ్రహ్మసూత్రార్థ సంగ్రహము.

### ద్వితీయాధ్యాయము. ద్వితీయ పాదము.

తే॥గీ॥ సాంఖ్యగౌతమ కాణాదశాస్త్రవిమతు। బౌద్ధజైనాగమాబోధ్య భావసహితుఁ।
పాశుపత పాంచరాత్రానుబంధ రహితు। వేదశబ్దైక వేద్యుని వినుతిఁజేతు॥

ఒండె; మ॥ అతిచిత్రాకృతిమత్ప్రపంచ రచకున్ హ్రస్వాణుబీజంబుఁ ద।
ద్గత సంయోగ వియోగ కారకుని బౌద్ధప్రక్రియాదూరు హృ।
ద్గతవిజ్ఞాన వికారమాత్రపరయోగాచార బాహ్యస్థు నా।
ర్హత శైవాగమ పాంచరాత్ర విముఖు బ్రహ్మంబు నేఁ గొల్చెదన్॥

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౧॥ రచనానుపపత్త్యధి॥ | ౧॥ రచనానుపపత్తేశ్చ నానుమానం. | విచిత్ర ప్రపంచ రచన కనుగుణమగు యుక్తి లేకుండుటవలనఁ బ్రధానము జగత్కారణముకాదు. | వివిధప్రపంచరచనా। (పయో౦। ప్రవృత్త్యనుపపత్తి (న్) సహజ వర్తనము బువులకు నైనను లేమిన్। భువన నిదాన మనుమానముగఁ దగదనఁ గన్॥ ౧, ౨, ౩ సూ॥ |
| | ౨॥ ప్రవృత్తేశ్చ॥ | బుద్ధిపూర్వక ప్రయత్న విశేషమునక | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | నుగుణమగు యుక్తి లేకుండుటవలనను ప్రధానము జగత్కారణముకాదు. | |
| | ౩॥ పయోంబువచ్చేత్తత్రాపి॥ | క్షీరోదకములవలె(సహజముగానె)ప్రధానము (ప్రయోజనకారి కావచ్చు) నంటివేని వానియందును బ్రవృత్తి కన్యసంబంధముకలదు. | |
| | ౪॥ వ్యతిరేకానవస్థితేశ్చానపేక్షత్వాత్॥ | ప్రధానముకంటె వ్యతిరిక్తమగు వస్తువులేకుండుటవలనను, అదిసహాయాంతరాపేక్ష లేనిదగుటవలనను, ప్రధానము జగత్కారణముకాదు. | వ్యతిరేకపదార్థాసం।<br>స్థితినొప్పి ప్రధానమన్య నిరపేక్షంబై।<br>గతిగొనఁబురుషులునిల్లి।<br>ప్తతనొప్పన్స్మార్తమెట్లుభవకారణమౌ॥ |
| | ౫॥ అన్యత్రాభావాచ్చనతృణాదివత్॥ | క్షీరపరిణామ నిమిత్తమగు ధేనువుకంటె నన్యమగుచోట్ల (ననఁగా వృషభాదుల | తృణజలములు గోగణభ।<br>క్షణముననే క్షీరములగుఁగా వెల్లెడనా। |

| | | |
|---|---|---|
| | యందుఁ) దృణాదికమునకు క్షీరపరిణామము లేకపోవుటవలనఁ దృణపల్లవాదులకువలెనె ప్రధానమునకు సహజ పరిణామము లేదు. | యనుమానంబిటులనె చే।<br>తననిరపేక్షను గఁబొందఁదగదు పరిణతిన్॥ |
| ౬॥ అభ్యుపగమేఽప్యర్థాభావాత్॥ | ప్రధానమునకు జగత్సృష్ట్యనుకూల ప్రవృత్తి స్వాభావికమనియంగీకరించినను, అట్టిప్రవృత్తికిఁ బ్రయోజనము లేకపోవుటవలన సాంఖ్యమతమందలి దోషమనివార్యము. | సహజ ప్రవృత్తి యొప్పను।<br>పహితార్థాభావమగును,బంగ్వంధులకున్*।<br>సహమేళన గతియనస్వమ।<br>తహనివచ్చు నిటుగానఁదగు గపిలువిడన్॥<br>౬, ౭ సూ॥ |
| ౭॥ పురుషాశ్మవదితి చేత్తథాపి॥ | పంగు పురుషాయస్కాంతములవలెనె పురుషప్రేరణమువలనఁ బ్రధానము ప్రవర్తింపుచున్నదనినను దోషమనివార్యము. | |
| ౮॥ అంగిత్వానుపపత్తేశ్చ॥ | త్రిగుణములు పరస్పరమునంగాంగిభావమును బొందుట కుపయుక్తి లేకపోవుటవలనను(ప్రధానమునకు ప్రవృత్తిసిద్ధింపదు.) | * పంగుజనాయస్కాంతో। (గిన్।<br>త్సంగమ ఘటితాంధ లోహచలనము భంబొంగా రుఁబ్రధానంబన।<br>నంగగు దోషానుషంగ మనివార్యంబై॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | ౯॥ అన్యథానుమితౌ చజ్ఞశక్తివియోగాత్। | వేరువిధముగా (ననఁగా గుణములుసాపేక్షములని) ననుమానము చేసినను బ్రధానమునకు జ్ఞానశక్తి లేకపోవుటవలనఁ (బూర్వోక్తరచనానుపపత్తి ప్రవృత్త్యభావాదిదోషము లనివార్యములు.) | త్రిగుణమ్ములు వైషమ్యో। (బా।<br>పగమాయోగ్యములు, జ్ఞత్వబల శూన్యం<br>త్రిగుణాత్మిక, విప్రతిషే।<br>ధగతంబు మతంబు, గానఁదగుఁ గపిలు వి<br>౮, ౯, ౧౦ సూ॥ (డన్॥ |
| | ౧౦॥ విప్రతిషేధాచ్చాసమంజసం॥ | సాంఖ్యమత సిద్ధాంతములయందుఁ బరస్పర విరోధముండుటవలనను సాంఖ్యదర్శనమయోగ్యము. | |
| ౨॥ మహద్దీర్ఘాధి॥ | ౧౧॥ మహద్దీర్ఘవద్వా హ్రస్వపరిమండలాభ్యామ్॥ | ద్వ్యణుక పరమాణువుల వలనఁ ద్ర్యణుకద్వ్యణుకోత్పత్తి వలెనే చేతనమగు బ్రహ్మమునుండి యచేతనమగు జగత్తు పుట్టుచున్నది. | పరిమండల హ్రస్వంబులఁ।<br>బరదీర్ఘ మహత్పదార్థభవ మగుచుండన్।<br>బరుసుండి తద్విలక్షణ।<br>తరలోకోత్పత్తి గాఁగఁదగదె తలంపన్॥ |

| | | | |
|---|---|---|---|
| ౩॥ ఉభయథాధి॥ | ౧౨॥ ఉభయథాపినక ర్మాఽతస్తదభావః॥ | అణుకర్మనిమిత్తము కలదనినను లేదనినను, పరమాణువులయందు సంయోగ వియోగ జనకీభూతమగు నాద్యకర్మము సంభవింపదు. కావునస్సృష్టి ప్రళయాభావము కలుగుచున్నది. | అణుకర్మ నిమిత్తముకల।<br>దనినన్ లేదనిన రెండు న్యాయంబులయం।<br>దణుకర్మమసంభవమై।<br>చనవుత్పత్తి ప్రనాశసంతానంబుల్॥ |
| | ౧౩॥ సమవాయాభ్యు పగమాచ్చసామ్యా దనవస్థితేః॥ | (వైశేషికమతమున) సమవాయిసంబంధము పదార్థముగా నంగీకరింపఁబడియుండుటవలనఁగూడ స్సృష్ట్యభావమగుచున్నది. ఏలననఁగా ద్వ్యణుకమునకును సమవాయమునకును బరమాణుభిన్నత్వవిషయమున సామ్యముండుటనుబట్టి యనవస్థాదోషము కలుగుచున్నది. | సమవాయం బణువులతో।<br>సమమైన పదార్థమంచు సమ్మతిగనుటన్।<br>సమవాయి ద్వ్యణుకములణు।<br>సమభిన్నములగుట సంధిసంభవమెల్లా॥ |
| | ౧౪॥ నిత్యమేవచ భావాత్॥ | ప్రవృత్తినివృత్త్యుభయానుభయస్వభావములలో నొకభావమునుమాత్రమె పరమాణువులు కలవగుటవలన సృష్టిప్రళయ | ఊని ప్రవృత్తినివృత్త్యుభ। (భావం।<br>యా నుభయ విధగతులఁ బరమాణువు<br>చానొకఁడే నిత్యముగాఁ। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | ములలో నెద్దియోయొకటిమాత్రమె నిత్యమగుచున్నది. | గానఁబొసఁగునేకరీతికార్యచయంబుల్॥* |
| | | | *అణువులకుఁ బ్రవృత్తియె కల। (యం। దనసృష్టియె యగునివృత్తియ యనన్ బ్రళ బనువగు నుభయానుభయను। లనొకటన నిరర్థకతయలబ్ధమగుగదా॥ |
| | ౧౫॥ రూపాదిమత్త్వాచ్చవిపర్యయో దర్శనాత్॥ | పరమాణువులు రూపాదిమంతము లనఁబడుటవలనను, రూపాదికముగల వస్తువుసావయవముగ ననిత్యముగ లోకమున దృశ్యమగుటవలనను, అణువుల కణుత్వనిత్యత్వహాని కలుగుచున్నది. | ఎయ్యదిరూపాదియుతం: (పం। బయ్యది సావయవమగుట, నణునకు రూబియ్యకొనంబడి యుండుట,। ద్రవ్యాలగునణుత్వమెల్ల వ్యత్యస్తంబై॥ |
| | ౧౬॥ ఉభయథాచదోషాత్॥ | పృథివ్యాదిపరమాణువులధికగుణోపేతములని చెప్పిన నల్పగుణోపేతములని చెప్పి | భూజలతేజో వాయ్వణు। బీజములధి కాల్పగుణ విభేదంబులలో। |

| | | | |
|---|---|---|---|
| | | నను దోషముండుటవలనఁ బరమాణుకా రణవాదమయుక్తము. | నేజాతింగలవన్నను।<br>నైజాణుత్వాది ధర్మనయముండప్పున్॥ *<br><br>*పృథివీజల తేజోవా।<br>య్వాధిగత పరమాణువులకు నధికాల్పగుణ।<br>ప్రధిమాప్రధిమల జేనిన్।<br>గథించిననణుత్వహానికణము ఘటించున్॥ |
| | ౧౭॥ అపరిగ్రహాచ్చా త్యన్తమనపేక్షా॥ | శిష్టపరిగ్రహము లేకపోవుటవలనను వైశేషికమత మత్యంత మనాదరణీయము. | ఆదరణీయమొకింతయుఁ।<br>గా దాకాణాదవాద కాండంబరయన్।<br>వేదాంతప్రతిషిద్ధత।<br>నాదృత శిష్టాపరిగ్రహత్వము వలనన్॥ |
| ౪॥ సముదాయాధి॥ | ౧౮॥ సముదాయఉభయహేతుకేపి తదప్రాప్తిః॥ | బాహ్యాభ్యంతర పదార్థద్వయము హేతువుగాఁగలది శరీరాదిసంఘాతమని చెప్పినను, (ఘటకుఁడు లేకుండుటచే) సంఘాత ప్రాప్తి కాజాలదు. | సౌగతమొప్పుచునుండును।<br>బాగుగసౌత్రాంతికమును వైభాషికమున్।<br>వీగడుయోగాచారము।<br>నాగన్ మాధ్యమిక మనఁగ నాల్గు తెఱఁగులన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | ౧౯॥ ఇతరేతర ప్రత్యయత్వా దితిచేన్నోత్పత్తిమాత్రనిమిత్తత్వాత్॥ | అవిద్యా సంస్కారవిజ్ఞాన నామరూపేంద్రియస్పర్శవేదనా తృష్ణాప్రవృత్తి ధర్మాధర్మ జన్మజరామరణ శోకపరిదేవనా దుఃఖాదులు పరస్పరనిమిత్త నైమిత్తకము లగుటవలన హటాత్తుగ సంఘాతసిద్ధియగుచున్నదంటివేని నట్లు కాఁజాలదు; ఏలననఁగఁ బూర్వపూర్వపదార్థము లుత్తరోత్తర పదార్థముల యుత్పత్తికి మాత్రము కారణముగానుండుటవలన (సంఘాతసిద్ధినిగాని లోక యాత్రనుగాని జేయ సమర్థములుకావు.) | బాహ్యంబనుమేయంబే;। (గా।<br>బాహ్యము ప్రత్యక్షగతము; ప్రత్యయగతి<br>గ్రాహ్యంబది; శూన్యముగా। (ముల్॥<br>సూహ్యంబంతయు; ననఁదగు వాగి నీమత<br>సర్వముదుఃఖంబనుచు। (యున్।<br>స్సర్వము క్షణికము స్వలక్షణంబును మఱి<br>సర్వముశూన్యంబుననుచు।<br>నుర్విన్ భావింపఁగనుమ హోదయమబ్బున్॥<br>దేహాదికసంఘాతము। (ని।<br>బాహిరమంతరమున నెడి ప్రకృతిద్వయి(న్)<br>ర్వాహితమగు ననఘటకుని।<br>సాహాయ్యము లేక కావు సంఘాతంబుల్॥<br>౧౮ సూ॥ |

| | | |
|---|---|---|
| | | సతతావిద్యాజన్మము।<br>లితరేతర హేతువులన నెగ్గగునేక్కై।<br>కతగోత్పత్తికవినిమి।<br>త్తతంబొందిన సంఘసిద్ధితగవు ఘటింపన్॥<br>౧౯ సూ॥ |
| ౨౦॥ ఉత్తరోత్పాదేచ పూర్వనిరోధాత్॥ | ఉత్తరక్షణీయవస్తూత్పత్తిసమయమందుఁ బూర్వక్షణీయవస్తువు లేకపోవుటవలన నవిద్యాదుల కుత్పత్తిమాత్ర నిమిత్తత్వముకూడ సంభవింపదు. | ఉత్తరపదార్థమయ్యెడు।<br>నత్తరిఁ బూర్వపుపదార్థ మంతమగుటను।<br>త్పత్తియుఁగూడనవిద్యా।<br>యత్తముకాఁజాలదంచు వ్యక్తమగుగదా॥ |
| ౨౧॥ అసతి ప్రతిజ్ఞోపరోధో యౌగపద్య మన్యథా॥ | కారణములేకయే కార్యోత్పత్తియగునంటివేని స్వప్రతిజ్ఞా హాని కలుగును. ఉత్తర క్షణోత్పత్తి పర్యంతము పూర్వ క్షణముకూడ నిలిచియుండునను పక్షమునఁ గార్య కారణముల కేకకాలోత్పత్తి కావలసివచ్చును. | హేతువులేకయె క్రియసం।<br>భూతంబగునన్నఁ బ్రతినపోవును గ్రియసం।<br>భూతమగుదనుకనిల్చును।<br>హేతువనన్ యౌగపత్య హేడనమొదవున్॥ |
| ౨౨॥ ప్రతిసంఖ్యాప్రతిసంఖ్యానిరోధాప్రా | హేతుఫలభావరూపకమగు ప్రవాహమునకును బదార్థములకును దెంపు లేకపో | సతతంబులు హేతుఫల।<br>ప్రతతియువస్తుప్రవాహ భావమునగుటన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | ప్తిరవిచ్ఛేదాత్॥ | వుటవలన, జ్ఞానపూర్వకమైనట్టియు నజ్ఞానపూర్వకమైనట్టియు వినాశము యొకటియు సంభవముకలుగుచున్నది. అనఁగావానికి బుద్ధిపూర్వకవినాశముగాని యాకస్మికవినాశముగాని ప్రతిక్షణముసంభవింపదు. | ప్రతిసంఖ్యాఽప్రతిసంఖ్యా। (గదా॥<br>ప్రతి రోధాఽ ప్రాప్తి దుర్నివార్యంబు |
| | ౨౩॥ ఉభయథాచదోషాత్॥ | అవిద్య సమ్యగ్జ్ఞానమువలన నశింపుచున్నదనినను, స్వయముగానే నశింపుచున్నదనినను, దోషముప్రసక్తించుటవలన (నీమతమునింద్యము.) | విమలజ్ఞానమవిద్యను।<br>సమయించు ననఁగ నప్రతిసంఖ్యా నాశం।<br>బమరదదిపోవుస్వయమన।<br>యమాదిమార్గోపదేశ మతివ్యర్థంబౌ॥ |
| | ౨౪॥ ఆకాశేచాఽ విశేషాత్॥ | ఆకాశమందును బృథివ్యాదివస్తువులకంటె విశేషము లేకుండుటవలన (నదిభావపదార్థమేకాని శూన్యముకాదు.) | ద్వివిధనిరోధంబులవలె।<br>దివియునునిరుపాఖ్యమనుచుఁ దిలకించినవ।<br>స్తువ్విశేషంబాకాశం।<br>బవుటఁదగదు దానిశూన్యమనినుడువంగన్। |

| | | | |
|---|---|---|---|
| | ౨౫॥ అనుస్మృతేశ్చ॥ | అనుభవానుసారమైన స్మృతి యుండుటవలన (జ్ఞాతకు క్షణికత్వము సిద్ధింపదు) | క్షణికముసర్వంబనుటన్। క్షణికమె జ్ఞాతయును జ్ఞానసంతానమునై। చను; నిదిసరికాదెల్లర। (టన్॥ కనుభవసదృశంబగు స్మృతి యాగతమగు |
| | ౨౬॥ నాఽసతోఽదృష్టత్వాత్॥ | కారణనాశమందుఁ గార్యోత్పత్తియగుట యెందునుగన్పట్టకుండుటవలన నభావగ్రస్తమగు పదార్థమునుండి కార్యోత్పత్తి కాఁజాలదు. | కలుగదసత్తున సత్త్వము। కలుగమిఁ గారణ విహీన కార్యోత్పత్తుల్। కలిగెనొ ధరణినుదాసీ। నులకున్ సిద్ధించు నన్నినుడివిన మాత్రన్॥<br>౨౬, ౨౭ సూ॥ |
| | ౨౭॥ ఉదాసీనానామపిచైవంసిద్ధిః॥ | అభావము నుండి వస్తుసిద్ధియగు పక్షమునఁబ్రయత్నముచేయక యూరకే యున్నవారికిఁగూడఁ గార్యసిద్ధి కావలసియుండును. | |
| ౫॥ నాభావాధి॥ | ౨౮॥ నాభావ ఉపలబ్ధేః॥ | విజ్ఞానేతరపదార్థములకు భావములేదంటివేని, బాహ్యార్థస఼్ూర్తి యుండుటవలన నది యుక్తముకాదు. | ఖంబేసర్వంబునిరా। లంబనవిజ్ఞాన మాత్రలక్షణ సద్భా। వంబదియని యోగాచా। రంబువిడంబించుఁ గర్ణరమణీయంబై॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము- | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|

౩౦ బాహ్యాభ్యంతర పదార్థము లెవ్వియు లేకపోవుటచే వాసనావైచిత్ర్యమైనను లేక సర్వప్రమాణసిద్ధమగు లోకవ్యవహారమే లోపించును.

౩౧ పదార్థములకు క్షణకాల సద్భావమైన నంగీకరింపఁబడుటచే సర్వశూన్యత్వవాదమునకు బాధకము కలుగుచున్నది.

౩౨ అన్నివిధముల మాధ్యమికమత మనుపపన్నము.

| | | | |
|---|---|---|---|
| ౬॥ నైకస్మిన్నధి॥ | ౩౩॥ నైకస్మిన్న సంభవాత్॥ | ఏకవస్తువునందు సదసత్త్వాది విరుద్ధధర్మసమావేశము శీతోష్ణములవలె నేక కాలమందు సంభవింపకుండుటవలన జైనమతము యుక్తియుక్తముకాదు. | ఆర్హతమతమార్యాదర।<br>నార్హముకాదుయుగపత్సమావేశంబుల్।<br>దుర్హితధర్మంబులకున్।<br>గర్హితములసంభవములుగానుండుటచేన్॥ |
| | ౩౪॥ ఏవంచాఽఽత్మాకార్త్స్న్యమ్॥ | ఇదియునుగాక (జీవుడు దేహానురూపపరిమాణకుఁడైనచో) వానికి (కొన్ని దేహముల)నపరిపూర్ణత్వముప్రసక్తించును. | ఏకపదార్థంబందున।<br>నేకాంతత్వంబు సంభవింపమిచేనా।<br>త్మాఽకృత్స్నత్వాఽనిత్య।<br>త్వాఽకులతన్ జైనమతమనర్థప్రదమా॥ |

| | | | |
|---|---|---|---|
| | ౩౫॥ నచపర్యాయాదప్యవిరోధో వికారాదిభ్యః॥ | జీవావయవములాగమాపాయులగుట వలనఁ బూర్వోక్తవిరోధము లేదంటివేని, నీపక్షమున జీవునకు వికారాది దోషములు ప్రసక్తించుటచే విరోధ పరిహారము కాఁజాలదు. | జీవాంశంబులు వచ్చుచుఁ।<br>బోవుచు నుండెడుననంగఁ బోరిజీవునకున్।<br>సావయవత్వానిత్య।<br>త్వావాప్తిన్ బంధమోక్షహాని ఘటించున్॥ |
| | ౩౬॥ అంత్యావస్థితేశ్చోభయ నిత్యత్వాదవిశేషః॥ | మోక్షావస్థాభావియగు జీవపరిమాణమునకు నిత్యత్వ ముండుట వలనను, తత్పూర్వశరీరపరిమాణములకుఁగూడ నిత్యత్వము సిద్ధమగుటవలనను, దేహానుగుణపరిమాణ విశేషము జీవునకుండఁ జాలదు. | మఱియుః—<br>ఎందుండివచ్చుచుండునో।<br>యెందులకేతెంచునొక్కొయీజీవాణుల్।<br>పొందుగనెవియాత్మాణులో।<br>యందెయ్యవిగావో చెప్పనవశంబుగదా॥ |
| ౭॥ పత్యురసామంజస్యాధి॥ | ౩౭॥ పత్యురసామంజస్యాత్॥ | సామరస్యము లేకపోవుటవలన నీశ్వరునకు నిమిత్తకారణత్వ మాత్రము పొసఁగఁ జాలదు. | పశుపాశ విమోక్షార్థము।<br>పశుపతి వస్తువులనైదు భంగులఁ జేసెన్।<br>పశుపతి నిమిత్తమాత్రమె।<br>పశుమాయలు వేఱటండ్రుపాశుపతీయుల్॥ |
| | ౩౮॥ సంబంధానుపప | ఈశ్వరునకును ప్రధాన పురుషులకును | ఈశునకు నిమిత్తత్వమె। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | త్తేశ్చ॥ | సంబంధము సందర్భింపక పోవుట వలనఁగూడ (నీశ్వరునకు నిమిత్తకారణత్వ మాత్రము పొసఁగఁజాలదు). | పాశుపతన్యాయయోగ పర సాంఖ్యలస।<br>ద్వైశేషికతంత్రంబులు।<br>కౌశలముగఁ జెప్పదోషగంధము వచ్చున్॥ |
| | ౩౯॥ అధిష్ఠానానుపపత్తేశ్చ॥ | ప్రధానాదుల యందీశ్వర వ్యాపార యోగ్యత లేకపోవుటవలనఁగూడ నీశ్వరుఁడు నిమిత్తకారణ మాత్రమనఁగిట్టదు.<br>అర్థాంతరము:—స్వవ్యాపారమున కర్హ మగు శరీరాద్యధిష్ఠాన మీశ్వరునకు లేకుండుటవలనఁగూడ (నతఁడు జగత్తునకు నిమిత్తకారణమనఁ గిట్టదు.) | పరపురుష ప్రకృతిపర।<br>స్వర సంబంధోపపత్తి సమకూడమిచేఁ।<br>బరమాణు ప్రముఖంబులు।<br>పరమేశ్వర కర్మయోగ్యవస్తులు కామిన్॥<br>పూర్వాన్వయము. |
| | ౪౦॥ కరణవచ్చేన్న భోగాదిభ్యః॥ | మొదటియర్థము:— (1) ఇంద్రియము జీవునకధిష్ఠానమైనట్లుగా | కరణంబులు పురుషున కుప।<br>కరణంబులుగాను జగతిఁ గడుకొను రీతిన్।<br>బరుసకుఁ బరమాణ్వాదులు। |

(1) సాధనము.

| | | | |
|---|---|---|---|
| | | నె ప్రధానాదు లీశ్వరునకధిష్ఠానము కావచ్చునంటివేని, వానికి భోగాదిసామ్యము కలుగుటవలన నదియుక్తముకాదు.<br>రెండవయర్థము:—<br>ఈశ్వరుఁడు కరణవంతుఁడంటివేని వానికి సుఖదుఃఖాద్యనుభవము ప్రసక్తించుటవలన నట్లనరాదు. | కరణములన భోగసామ్యగతిప్రాప్తించున్॥ |
| | ౪౧॥ అంతవత్త్వమస ర్వజ్ఞతా వా॥ | (ప్రధానపురుషు లనంతులైన చో) ఈశ్వరునకంత వత్త్వముగాని యసర్వజ్ఞత్వముగాని ప్రసక్తించును. | పరజీవాత్మ ప్రకృతుల। పరిమితులింతింతయన్నఁ బ్రతినసమసి త। త్పరున కనంతత్వము చెడుఁ। బరిమాణ మెరుంగడన్న వాఁడజ్ఞుఁడగున్॥ |
| ౮॥ ఉత్పత్త్యధి॥ | ౪౨॥ ఉత్పత్త్య సంభ వాత్॥ | (వాసుదేవ సంజ్ఞకుఁడైన పరమాత్మనుండి సంకర్షణ సంజ్ఞకుఁడైన జీవునియొక్క) ఉత్పత్తిసంభవింపమివలన (నీమతమయుక్తము) | వ్యూహములు నాల్గువిధములు। (తం। వ్యూహాద్యము వాసుదేవుఁడుత్తముఁ డా దే హేతుద్వితయంబని। (ర్పన్॥ యయూహింతురు భాగవతులు యుక్తి వలి |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | ౪౩॥ నచకర్తుఃకరణం॥ | కర్తయగు సంకర్షణునుండిప్రద్యుమ్న సంజ్ఞికమగు మనస్సును బుట్టఁజాలదు | అలవాసుదేవువలనను।<br>వెలసెను సంకర్షణుండు వీనివలనసం।<br>ధిలె ప్రద్యుమ్నుండాతని।<br>వలనంగలిగె ననిరుద్ధ వాచ్యుఁడు సొరిదిన్॥ |
| | ౪౪॥ విజ్ఞానాదిభావే వాతదప్రతిషేధః॥ | వాసుదేవాదులు నలుగురును విజ్ఞానాదిశక్తులుకలవారని యంగీకరించినను, ఉత్పత్త్యసంభవమున కనిషేధత్వము కలుగుచున్నది (అనఁగాఁబూర్వోక్తదోషముదుర్వారము). | సంకర్షణాఖ్యజీవుం।<br>డంకురితుండయ్యె నాద్యునందని చెప్పన్।<br>బొంకగుఁదన్నిత్యత్వము।<br>శంకితమై మోక్షపదము సమకొనకుండున్॥<br>వరసంకర్షణ వాచ్యుఁడు।<br>(1)<br>కరణప్రద్యుమ్న వాచ్యకార్యము సేయన్।<br>దరమె యుపకరణమెలయమి;।<br>(2)<br>నరయంగానిల్లై కలుగఁ డనిరుద్ధుండున్॥ |

(1) మనస్సు. (2) అహంకారము.

| | | |
|---|---|---|
| ౪౫॥ విప్రతిషేధాచ్చ॥ | (ఈపాంచరాత్రాగమ సిద్ధాంతముల యందు) పరస్పర విరోధము లుండుటవల నఁగూడ జీవోత్పత్తి వాదమసంగతము.<br><br>అర్థాంతరము:—(చతుర్వేదాధ్యయ నమువలన మోక్షప్రాప్తి కాఁజాలదని యెంచి శాండిల్యముని యీపాంచరాత్రా గమము నధ్యయనము చేసెననుటచే) వేద నిందా దోషము వలనఁ గూడ నీ మతము నింద్యము. | ఈశ్వరులేనలువురు జ్ఞా। (యున్।<br>నైశ్వర్య బల ప్రముఖ గుణాఢ్యులు మఱి<br>శాశ్వతనిరధిష్ఠానుల[1]।<br>నశ్వరులునటన్న స్వమతనాశముపొసఁగున్॥ |

(1) ప్రకృత్యజన్యులు.

ఓం తత్సత్.

## ద్వితీయాధ్యాయము. తృతీయపాదము.

ఉ॥ ఖానిలకారకుం డభవుఁడగ్ని జలావనికారణం బఖి।
ధ్యాన పురస్సరోద్గమ విధాతయునై ప్రతిలోమ ధోరణిన్।
లీనముఁ జేయు భూతముల లెస్సగ నే మహనీయుఁ డట్టి వి।
జ్ఞానఘనఃప్రణేత నది సన్నుతిఁ జేసెద మోక్షకాంక్షనై॥

ఉ॥ స్థావరజంగమాశ్రయిత జన్మస్మృతి వ్యపదేశ మొందుచున్।
జీవుఁడు నిత్యమూర్తియయి చేతనుఁడంచుఁ బ్రసిద్ధిఁ గాంచినం।
భావితబుద్ధి తుల్య పరిమాణకుఁడై కృతికర్తనా ధరన్।
గోవిదతత్త్వవైఖరిఁ దగున్ బరవశ్యత వానియంశమై॥

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౧॥ వియదధి॥ | ౧॥ నవియదశ్రుతేః॥ | శ్రుతియం దాకాశోత్పత్తి వినఁబడక పోవుటవలన నాకాశ ముత్పన్నపదార్థము కాదు. | ఛాందికగవియత్సృష్టిని।<br>ఛాందోగ్యము చెప్పకుంట జన్యం బదికా।<br>దందురుకాణాదులు; జని। |

| | | |
|---|---|---|
| | | సందర్భశ్రుతియొకండు సమకుఱియున్నన్॥ ౧, ౨, ౪ సూ॥ |
| ౨॥ అస్తి తు॥ | ఆకాశోత్పత్తిని జెప్పు శ్రుతియున్నది. కావున వియదనుత్పత్తి వాదముయుక్తము కాదు. | |
| ౩॥ గౌణ్యసంభవాత్॥ | ఆకాశోత్పత్తి కావశ్యకమగు కారణసామగ్రి సంభవింపక పోవుటవలన నాకాశోత్పత్తి శ్రుతిగౌణి. | సంభూతశ్రుతి గౌణియ। సంభవ మాకాశహేతు సామగ్రిగదా। సంభావనీయమగునా। సంభూతపదంబు బ్రహ్మశబ్దముభంగిన్॥ ౩, ౫, |
| ౪॥ శబ్దాచ్చ॥ | ఆకాశము నిత్యమని తెలుపు శ్రుతి యుండుటవలనఁ గూడ నుత్పత్తిశ్రుతి గౌణార్థకము. | |
| ౫॥ స్యాచ్చైకస్య బ్రహ్మశబ్దవత్॥ | ఏకప్రకరణమందున్న బ్రహ్మశబ్దమునకు ముఖ్యార్థగౌణార్థములు సంభవించునటులనే, యేకప్రకరణమందున్న “సంభూ | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | | త" శబ్దమునకును ముఖ్యార్థ గౌణార్థములు సంభవించును. | |
| | ౬॥ ప్రతిజ్ఞాఽహానిరవ్యతిరేకాచ్ఛబ్దేభ్యః॥ | వస్తుజాతమునకును బ్రహ్మమునకును భేదమువలనఁ బ్రతిజ్ఞాసిద్ధియగును కార్యకారణా వ్యతిరేకమును దెలుపుశ్రుతులవలన నీయభేదము సిద్ధమగుచున్నది. | ప్రతతవికారము బ్రహ్మోఽ।<br>వ్యతిరిక్తంబనుచు శబ్దమనుచుండుటచేఁ।<br>బ్రతినక హానియగున్ దివి।<br>యతిరిక్తంబనఁగఁ బ్రతినహానిఘటించున్॥ |
| | ౭॥ యావద్వికారంతు విభాగోలోకవత్॥ | ఆకాశమసంభవమను వాద మయుక్తము. ఏలననఁగా లోకమందువలెనె యెంతవరకుఁగార్యత్వమో యంతవరకువిభక్తత కన్పట్టుచున్నది. | సవికారపదార్థంబులు।<br>సవిభాగములగుచు లోకసందృష్టములా।<br>భువిదివిలోనగు వస్తులు।<br>సవిభక్తములనుట బ్రహ్మ జన్యములను చే॥<br>ఘట ఘటికోదంచనములు।<br>కటకాంగద తాళపత్ర కరభూషణముల్।<br>పటు ఫేనతరంగాదులు। |

| | | | |
|---|---|---|---|
| | | | స్ఫుటముగ స్వేతరవిభిన్నములుగా వేధరన్॥ |
| ౨॥ మాతరిశ్వవ్యాఖ్యానాధి॥ | ౮॥ ఏతేన మాతరిశ్వా వ్యాఖ్యాతః॥ | ఆకాశోత్పత్తి కథనము చేతనే వాయూత్పత్తియుఁ దెలుపఁబడెను. | గగనము జన్యంబనుటను।<br>గగనాశ్రయమైనయట్టి గంధవహంబున్।<br>దగుజన్యంబనఁ బడఁగా।<br>నగ రేనిత్యంబదన్న నయమెడలుట చేన్॥ |
| ౩॥ అసంభవాధి॥ | ౯॥ అసంభవస్తు సతోఽనుపపత్తేః॥ | సత్పదార్థము జన్యమనువాదమయుక్తము. దానికిఁ గారణాంతరోపపత్తి లేకుండుటవలన నుత్పత్తి సంభవింపదు. | త్వంజాతః ప్రముఖశ్రుతి।<br>సంజాతత్వంబు దెలుపుసత్తున కనినన్।<br>రంజిలమి నన్యబీజము।<br>సంజనితత్వంబు కరమసంభవ మగుగా॥ |
| ౪॥ తేజోఽధి॥ | ౧౦॥ తేజోఽతస్తథా హ్యాహ॥ | వాయువువలన నగ్నిజన్మించెఁ గాని సాక్షాత్తుగ బ్రహ్మమునుండి కాదు. అటులనే కదా శ్రుతి తెలుపుచున్నది. | అనలంబు బ్రహ్మజన్యం।<br>బనిలానంతరము జన్మమది పొందెననన్।<br>జనివంచమి నిష్ఫలమై। (దున్॥<br>చను "వాయోరగ్ని" యనెడుఛంద ముసం |
| ౫॥ అబధి॥ | ౧౧॥ ఆపః॥ | అగ్నివలన జలము జన్మించెను. అటులనే కదా శ్రుతి తెలుపుచున్నది:— పూర్వ | జలమునకు బ్రహ్మజత్వము।<br>జ్వలనభవత్వమును జెప్పుశబ్దములున్నన్। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | సూత్రములోని పదము లింద ధ్యాహార్యములు. | జలమనలజ మేతచ్ఛ్రుతి। బలమునన విసూత్మ్రదశను వైరముగనమిన్॥ |
| ౬॥ పృథివ్యధి॥ | ౧౨॥ పృథివ్యధి కార రూప శబ్దాంత రేభ్యః॥ | మహాభూత ప్రకరణమువలనను, కృష్ణ రూప కథనమువలనను, జలజన్యత్వమును జెప్పుశ్రుత్యంతరము వలనను, "తా అన్నమసృజంత" యనుచో నన్న శబ్దముచేఁ బృథివి వివక్షింపఁబడియె. | "అన్నమసృజంత" యనుచో। నన్నపదంబు పృథివీపదార్థముఁ దెల్పున్। జెన్నుఁగ బ్రకరణలింగ। సన్నతలఁ; దెలుపదు భక్ష్యసామాన్యంబున్॥ |
| ౭॥ తదభిధ్యానాధి॥ | ౧౩॥ తదభిధ్యానాదేవతుతల్లింగాత్సః॥ | వియదాదులు స్వవికారములను స్వయముగా సృష్టింపుచున్నవను వాదమనుచితము. ఉత్తరోత్తర భూతసృష్టినిగూర్చి సంకల్పము చెప్పఁబడుటవలనను, ఈశ్వరాధిష్ఠితములగు భూతములకే ప్రవృత్తి నిశ్రు | వియదాదిక భూతంబులు। (శ్రుతి॥ స్వయముగ స్వవికారములను సమకూర్పన్ వ్యయదాధ్యక్షు తేఁబరుఁడు। (తుండై॥ య్యాయి కార్యమ్ముల సృజించు ధ్యానయు |

| | | | |
|---|---|---|---|
| | | తి సూచింపుచుండుటవలనను, సృష్టిపరమే శ్వరకృతము. | |
| ౮॥ విపర్యయాధి॥ | ౧౪॥ విపర్యయేణతుక్రమోఽత ఉపపద్యతేచ॥ | ఉత్పత్తిక్రమముకంటె వ్యత్యస్తముగా లయక్రమ ముపపన్నమగుచున్నది. ఇటులనె శ్రుతియుఁజెప్పుచున్నది. కావునఁ బూర్వపక్షమయుక్తము. | పంచమహా భూతమ్ములు। కంచితముగ సృష్టిగతికి వ్యత్యస్తముగా। పంచత్వక్రమమొప్పును। జంచదనియతానులోమ సరణుల్వీగన్॥ |
| ౯॥ అంతరావిజ్ఞానాధి॥ | ౧౫॥ అంతరా విజ్ఞానమనసీక్రమేణ తల్లింగాదితి చేన్నాఽవిశేషాత్॥ | ఆత్మకు నాకాశాదికమునకు నంతరాళమునఁ బ్రాణేంద్రియ విశిష్టమగుబుద్ధియు మనస్సును వరుసఁగాఁ బుట్టుచున్నవి; ఏలననఁగా నట్టిజన్మమునుసూచించుశ్రుతియున్నది; ఇట్లంటివేని, భూతములకంటె నివి భిన్నవస్తువులు కాకపోవుటవలన నీవాదమయుక్తము. | పరునకు భూతములకు నంతరమునవిజ్ఞానచిత్త తత్వము లాదవున్। వరుసఁగననసరిశాదవి। పరగన్ భూతావిశేష వస్తువులగుటన్॥ అలవిజ్ఞానమనస్సులు। పొలుచున భౌతికములన్న భూతక్రమనా। శులు కాఁజాలునె యయ్యవి। పొలుపుగనాద్యంతమధ్యముల నెటనున్నన్॥ |
| ౧౦॥ చరాచరవ్య | ౧౬॥ చరాచర వ్యపా | లోకప్రసిద్ధమగు జన్మమృత్యువ్యవహా | జననమృతి వ్యపదేశము। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| పాశ్రయాధి॥ | శ్రయస్తుస్యాత్తద్వ్య<br>పదేశోభాక్తస్తద్భా<br>వభావిత్వాత్॥ | రము స్థావర జంగమ శరీరాశ్రయము. జీ<br>వుఁడు శరీరసద్భావాసద్భావములయందే<br>జననమరణములను బొందువాఁడగుటవలన<br>నావ్యవహారము గౌణము. కావుననది ము<br>ఖ్యమను పూర్వపక్షమయుక్తము. | జనును జరాచర శరీరసంబంధత జీ।<br>వునకున్, భాక్తంబయ్యెది।<br>తను భావాభావములను దనరారుటచేన్॥ |
| ౧౧॥ ఆత్మాధి॥ | ౧౭॥ నాత్మాఽశ్రుతే<br>ర్నిత్యత్వాచ్చ తా<br>భ్యః॥ | సృష్టిశ్రుతులయందు జీవోత్పత్తిశ్రవణ<br>ము లేకుండుటవలనను, శ్రుతియందు నిత్య<br>త్వశ్రవణముండుటవలనను జీవుఁడు జన్యుఁ<br>డు కాఁడు. | జీవోత్పత్తిశ్రవణా।<br>భావమునన్ నిత్య, జీవపరమాత్మా భే।<br>దావస్థానత్వ, శ్రుతి।<br>జీవుఁడు జన్యుండు నాఁగఁజెప్పందగునే॥ |
| ౧౨॥ జ్ఞాధి॥ | ౧౮॥ జ్ఞోఽతఏవ. | జీవుఁడ నుత్పన్నుఁడగుటవలననే వాఁ<br>డుజ్ఞానస్వరూపుఁడు. | జీవుఁడు నిత్యుండనుటన్।<br>భావించినజ్ఞాతయునని ప్రాప్తంబయ్యెన్।<br>జీవుఁడు బ్రహ్మనన్యుఁడు।<br>పావనచిన్మూర్తియల్ల బ్రహ్మంబుగదా॥ |

| | | | |
|---|---|---|---|
| ౧౩॥ ఉత్క్రాంతి గత్యాగత్యధి॥ | ౧౯॥ ఉత్క్రాంతిగత్యా గతీనామ్॥ | శరీరోత్క్రమణమునకును, లోకాంతరయాతాయాతములకును, వేదశ్రవణముండుటవలన జీవుఁ డణుపరిమాణుఁడు. | గత్యాగత్యుత్క్రాంతులు। ప్రత్యగ్రూపునకుఁ దెల్పు వాక్యములుంటన్। గత్యాగతులఁబరిచ్ఛే। ద్యత్వంబనివార్యమగుట నాత్మయణుండే॥ |
| | ౨౦॥ స్వాత్మనాచోత్తరయోః॥ | ఉత్క్రాంతి కుత్తరములగు గత్యాగతులకు స్వకర్త్తతో సంబంధముండుటవలన జీవుఁడణు పరిమాణుఁడు. | |
| | ౨౧॥ నాణురతచ్ఛ్రుతే రితిచేన్నేతరాధికారాత్॥ | అణుత్వ విపరీతపరిమాణ శ్రుతియుండుటవలన జీవుఁడణు స్వరూపుఁడుకాఁడంటివేని, నిది బ్రహ్మప్రకరణమగుటవల నీవాద మనుచితము. | జీవవిభుత్వశ్రుతులా। యావిర్భూత స్వరూపు వ్యపదేశించున్। జీవాణుత్వోన్మాన। త్వావగతి శ్రుతులఁగతిని నాతఁడణుండే॥ |
| | ౨౨॥ స్వశబ్దో న్మానాభ్యాంచ॥ | అణుత్వబోధక శబ్దము వలనను స్వల్పపరిమాణబోధక శబ్దము వలనను జీవుఁడణువు. | |
| | ౨౩॥ అవిరోధశ్చందన | చందన బిందు సుగంధము సకల దేహ | చందనబిందుసుగంధం। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | వత్॥ | హ్లాదకరమగునట్టుగ జీవుఁడు దేహైక దేశస్థుఁడైయును సర్వాంగోపలబ్ధిని బొందుచున్నాఁడు. | బందముగా దేహమంత నడరినగలిహ్వా। న్మందిరగతజీవుండును। బొందును దేహోపలబ్ధి పూర్ణ ప్రభతోన్॥ ౨౩, ౨౪ సూ॥ |
| | ౨౪॥ అవస్థితివైశేష్యాదితి చేన్నాభ్యుపగమాద్ధృదిహి॥ | చందనబిందువునకు దేహమందేక దేశమాత్రస్థితి విశేషముంటుటవలన నట్టియవస్థితి విశేషములేని జీవునకుఁజందనదృష్టాంతము వర్తింపదంటివేని నది యుక్తముకాదు. హృద్దేశ నివాసత్వము జీవున కంగీకరింపఁబడెఁగదా. | |
| | ౨౫॥ గుణాద్వా లోకవత్॥ | లోకమందు మణిప్రదీపప్రభృతులవలెనె చైతన్యగుణవ్యాప్తి వలననైనను జీవునకు సకలదేహోపలబ్ధి సంభవించును. | చైతన్యగుణముస్వాయత। నేతరదేహమునఁగూడ నిరవారునుగం। ధాతిక్రమణమువలె; శ్రుతు। |

| | | |
|---|---|---|
| ౨౬॥ వ్యతిరేకో గంధవత్॥ | గంధమునకువలెనే గుణమునకు స్వాశ్రయవ్యతిరేక వృత్తి సంభవింపుచున్నది. | లీతీరున నేక దా కథించెను బూడన్॥<br>౨౫, ౨౬, ౨౭, ౨౮ సూ॥ |
| ౨౭॥ తథాచదర్శయతి॥ | జీవునకుఁ జైతన్యగుణమునుబట్టియే దేహవ్యాప్తి కలుగుచున్నట్లు శ్రుతియుఁ బ్రదర్శింపుచున్నది. | |
| ౨౮॥ పృథగుపదేశాత్॥ | జీవుఁడునతని విజ్ఞానమును వేరుగ శ్రుతియుపదేశింపుచుండుటవలన జీవుఁడణుపరిమాణుఁడు. | |
| ౨౯॥ తద్గుణసారత్వాత్తు తద్వ్యపదేశః ప్రాజ్ఞవత్॥ | ఈవాదమయుక్తము. జీవాత్మ బుద్ధి గుణములను బ్రధానముగాఁ గలిగియుండుటవలనఁ బరమాత్మకువలెనె వానికణుత్వవ్యవహారము సిద్ధింపుచున్నది. | ఈవాదం బగ్రాహ్యము।<br>జీవుఁడు బుద్ధిగుణసార చేష్టుండగుటన్।<br>భావింపఁబడియె నస్వా। (లెన్॥<br>స్వాభావికముగ వానికణుత ప్రాజ్ఞునకువ |
| ౩౦॥ యావదాత్మభావిత్వాచ్చనదోషస్తద్దర్శనాత్॥ | ఎంతవరకు బుద్ధిసంయోగమో యంతవరకుఁ బరమేశ్వరుఁడు జీవభావము కలవాఁడగుటవలనను, శ్రుతియిట్లు తెలుపుచుండుటవలనను, (వానికాకాలమున నసంసా | ఎందనుక బుద్ధియోగం।<br>బందనుకను బరుస కాత్మభావంబుంటన్।<br>బొందఁ డసంసారిత్వము।<br>పొందుగసుజ్ఞానసిద్ధి పొసఁగడుదనుకన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | రిత్వము ప్రాప్తింపమిచే) దత్ప్రాప్తిరూప దోషము ప్రసక్తించుటలేదు. | |
| | ౩౧॥ పుంస్త్వాదివత్త్వస్యసతోఽభివ్యక్తియోగాత్॥ | బాల్యాదులయందనుపలభ్యములై బీజరూపములుగానున్న పుంస్త్వచిహ్నములు యౌవనకాలమున నావిర్భవించినట్లుగానె సుషుప్తిప్రళయములయందవిద్యామయమై శక్తిరూపముగనున్న బుద్ధి సంబంధము ప్రబోధప్రసవకాలములయందభివ్యక్తమగుచున్నది. కావునఁ బూర్వోక్త సిద్ధాంతము నిర్దుష్టము. | ప్రళయసుషుప్తులయందవి।<br>రళగతిఁ దద్యోగముండి ప్రస్ఫుటగతితో।<br>ఫలజనకోచితసమయం।<br>బులయందావిర్భవించుఁ బుంస్త్వాదివలెన్॥ |
| | ౩౨॥ నిత్యోపలబ్ధ్యనుపలబ్ధి ప్రసంగోఽన్యతరనియమోవా | అంతఃకరణము నంగీకరింపనిచో నాత్మేంద్రియములకు విషయోపలబ్ధ్యనుపలబ్ధులు సంతతము ప్రసక్తించును. ఒండె నా | మనఆత్మేంద్రియసంమే।<br>ళనమున విషయోపలబ్ధి లబ్ధంబగుఁ, గా।<br>దననాత్మేంద్రియసం మే। |

| | | | |
|---|---|---|---|
| | న్యథా॥ | త్మేంద్రియములలో నొకదానికి శక్తిప్రతిబంధము ప్రసక్తించును. | శనమున నిత్యోపలబ్ధి లభ్యమగుఁగదా॥ |
| ౧౪॥ కర్త్రధి॥ | ౩౩॥ కర్తాశాస్త్రార్థవత్త్వాత్॥ | శాస్త్రము సార్థకమగుటచే జీవుఁడు కర్త (కర్తలేనిచోఁ గర్తవ్య ముపదేశింపఁబడదుగదా). | శారీరుఁడు కర్త యౌఁ శా<br>స్త్రార్థ సువిధినిషేధసార్థకతనుద<br>త్తైస్వైరవిహారశ్రుతులను<br>గారకసంగ్రహ విశేషకథనమువలనన్॥<br>౩౩, ౩౪, ౩౫ సూ॥ |
| | ౩౪॥విహారోపదేశాత్॥ | స్వప్నమున జీవునకు స్వేచ్ఛా విహారముకలదని శ్రుతి తెలుపుచుండుటవలనజీవుఁడుకర్త. | |
| | ౩౫॥ ఉపాదానాత్॥ | (విజ్ఞానాది) కరణములను జీవుఁడుసంగ్రహింపుచున్నట్లు శ్రుతి తెలుపుచుండుటవలన జీవుఁడుకర్త. | |
| | ౩౬॥ వ్యపదేశాచ్చ క్రియాయాంనచేన్నిర్దేశవిపర్యయః॥ | లౌకికవైదిక క్రియలయందు విజ్ఞానమునకుఁ గర్తృత్వ వ్యపదేశముండుటవలన జీవుఁడుకర్త కాడంటివేని "విజ్ఞానంతనుతే" యనుచోఁ బ్రథమావిభక్తి ప్రయోగవ్యత్య | "విజ్ఞానంతనుతే" యని।<br>విజ్ఞానపదంబు జీవువిజ్ఞాపించున్।<br>విజ్ఞానమాత్రమునుగా।<br>దజ్ఞతవచ్చెడి విభక్తివ్యత్యయమైనన్॥ |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | | యము ప్రసక్తించును. (ఇచట విజ్ఞానపదమునకు జీవుఁడర్థముగాని బుద్ధికాదు). | |
| | ౩౭॥ ఉపలబ్ధివదనియమః॥ | ఇష్టానిష్ట వస్త్వనుసారోపలబ్ధి యనియతముగానున్నట్లుగానె యిష్టానిష్టవస్తుప్రాప్తియు ననియతముగాఁగలుగును. | ఉపలబ్ధికర్త జీవుం।<br>డుపలబ్ధుఁ బొందు నాతఁడుపలంభక వ।<br>స్తుపరత్వమునన్ దత్సి।<br>ద్ధిపొసంగు ననియతసరణి తెల్లముగాఁగన్॥ |
| | ౩౮॥శక్తివిపర్యయాత్॥ | బుద్ధిశక్తి యనఁగాఁ గరణత్వము వ్యత్యస్తమగును; (అనఁగాబుద్ధియేకర్తయగును). ఇదిసంభవింపదు గావునజీవుఁడేకర్త. | బుద్ధికిఁగర్తృత్వంబను।<br>బద్ధంబనఁ గరణశక్తి వ్యత్యస్తంబౌ।<br>బుద్ధికిసమాధ్యభావము।<br>సిద్ధంబైయుంటఁ గర్త జీవుండేయగున్॥ |
| | ౩౯॥ సమాధ్యభావాచ్చ॥ | (బ్రహ్మ సాక్షాత్కార ప్రయోజకమగు)నిష్ఠ (బుద్ధికిస్వతంత్రముగ) లేకపోవుటవలనను జీవుఁడేకర్త. | |

| | | | |
|---|---|---|---|
| ౧౫॥ తక్షాధి॥ | ౪౦॥ యథాచ తక్షో భయథా॥ | (కరణభావాభావములచే) వడ్రవాఁడు కర్తయు నకర్తయునుగా నెట్లు దృశ్యమగుచున్నాఁడో యటులనె జీవుఁడును దేహసంబంధా సంబంధములచేఁ గర్తయు నకర్తయనగుచున్నాఁడు. | వర్తించుఁ దక్షు వెట్టులఁ। గర్తయకర్తయుననంగఁ గరణాపేక్షన్। నర్తించు జీవుఁడిటులనె। కర్తయకర్తయుననంగఁ గాయాపేక్షన్॥ |
| ౧౬॥ పరాయత్తాధి॥ | ౪౧॥ పరాత్తుతచ్ఛ్రుతేః॥ | జీవకర్తృత్వమీశ్వరనిరపేక్షకమనువాదమసంగతము. అది యీశ్వరాయత్తమని శ్రుతి తెలుపుచున్నది. | ఈయౌపాధిక కర్తృత। స్వాయత్తము కాదదీశ్వరాయత్తముగా। నాయజ్ఞున కౌదవును శ్రుతు। లీయర్థము నేకదా పఠించెనుబూడన్॥ |
| | ౪౨॥ కృత ప్రయత్నాపేక్షస్తువిహితప్రతిషిద్ధా వైయర్థ్యాదిభ్యః॥ | కారయితృత్వమునుబట్టి వైషమ్య నైర్ఘృణ్యాదోషములీశ్వరునకులేవు. విధినిషేధశాస్త్రసార్థకతాదులవలన నతఁడు జీవకృతప్రయత్నా (కర్మా) పేక్షకలవాడు. | తతవిహితప్రతిషిద్ధ। ప్రతికూలత విషమసృష్టి బాధాదికమున్। హతములగు నీశుఁడాత్మసు। కృతప్రయత్నా ద్యపేక్షఁ గేరునటన్నన్॥ |
| ౧౭॥ అంశాధి॥ | ౪౩॥ అంశో నానావ్యపదేశాదన్యథాచా | ద్రష్టవ్యత్వాది భేద నిర్దేశమువలన జీవుఁడీశ్వరాంశము; అభేదనిర్దేశమువలననై | ఈశాంశమె శారీరుం। డీశానన్యుండటన్న నీశాన్యుఁడనన్। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | ఏదాశ కితవాదిత్వ మధీయతఏకే॥ | నను జీవుఁడీశ్వరాంశమే; ఇటులనేక దాయాథర్వణికులు బ్రహ్మమునకు దాశకిత వాదిభావమును పఠింపుచున్నారు. | దాశకితవ దాసత్వము।<br>లాశాశ్వతునకు పఠింతురాథర్వణికుల్॥<br>జీవుండీశ్వరునంశమె।<br>పావకతద్విస్ఫులింగ భావముభంగిన్।<br>సేవక సేవ్యన్యాయము।<br>భావింపఁగఁ బొందుపడదు పరజీవులకున్॥<br>౪౩ సూ॥ |
| | ౪౪॥ మంత్రవర్ణాచ్చ॥ | మంత్రాక్షరములవలనను జీవుఁడీశ్వరాంశమే:—శ్రు॥ పాదోస్యసర్వాభూతాని॥ | భూతాదులు సర్వంబును।<br>శ్రోతవ్యుని పాదమంచు శ్రుతులన్ భగవ।<br>ద్గీతలస్పష్టముగా నా।<br>ఖ్యాతంబయియుంట జీవుఁడఁశుం జేసుడీ॥<br>౪౪, ౪౫ సూ॥ |
| | ౪౫॥ అపిచస్మర్యతే॥ | స్మృతియునిటులనే తెలుపుచున్నది:—గీత॥ మమైవాంశో జీవలోకే॥ | |

| | | |
|---|---|---|
| ౪౬॥ ప్రకాశాదివన్నైవంపరః॥ | జీవుఁడెటుల సంసారదుఃఖము ననుభవించుచున్నాఁడో యటుల నీశ్వరుఁడు సంసారదుఃఖము ననుభవించుటలేదు. ప్రకాశాంశము ఘటాద్యుపాధి సంబంధముచే వర్తులాది భావమును బొందినను ప్రకాశమంతయు నట్టిభావమును పొందదుగదా. | పరునంశముగా జీవుఁడు। పరగినఁదద్దుఃఖచయము పట్టదువానిన్। దరణిప్రకాశమొక్కఁడ। నురువక్రంబయిన నంతయును నట్లగునే॥ |
| ౪౭॥ స్మరంతిచ. | ఇటులనే స్మృతికారులు స్మరింపుచున్నారు:—విష్ణు॥ నలిప్యతే ఫలైశ్చాపి పద్మపత్రమివాంభసా॥ | |
| ౪౮॥ అనుజ్ఞాపరిహారౌ దేహ సంబంధా జ్జ్యోతిరాదివత్॥ | శ్రౌతప్రేతాగ్న్యాదులయందువలెను పాధిసంబంధమును బట్టి విధినిషేధములు ప్రపన్నములగును. | శ్రౌతాగ్నిపరిగ్రాహ్యము। ప్రేతాగ్నినిషిద్ధమైన రీతి నుపాధిన్। హేతువుగాఁగొనివర్తిలు। (1) స్మృతిస్మార్తాది విధినిషేధములరయన్॥ |
| ౪౯॥ అసంతతేశ్చావ్యతికరః॥ | జీవునకుసర్వశరీరసంబంధములేకపోవుట వలనఁ గర్మఫలసాంకర్యము సంభవింపదు. | కృతకర్మఫలంబులకు। |

(1) శ్రౌతానుజ్ఞా నిషేధశాస్త్రంబులిలన్॥

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
| --- | --- | --- | --- |
| | ౫౦॥ ఆభాసఏవచ॥ | జీవుఁడీశ్వరాభాసుఁడె (కాని యీశ్వరాంశుఁడుకాఁడని పరమసిద్ధాంతము.) | వ్యతికరమొప్పారునాత్మకఖిలమనోఁ-సం। తతిఁగే; నాతండీశ। (1) ప్రతిబింబాభాసమాత్రి భావుండెకదా॥ ౪౯, ౫౦ సూ॥ |
| | ౫౧॥ అదృష్టానియమాత్॥ | నైయాయిక మతమున నీయదృష్ట మీయాత్మదను నియమము లేకపోవుటవలనఁగర్మఫలసాంకర్యము కలుగును. | జీవాదృష్టంబులకును। జీవేచ్ఛాజ్ఞానములకు స్వీకృతనియమా। భావమునన్ సర్వాంత। ర్భావమునన్ జీవకర్మ ఫలసంకరమౌ॥ |
| | ౫౨॥ అభిసంధ్యాదిష్వపిచైవం॥ | రాగద్వేషాదులయందుఁగూడ నిటులనేనియమములేదు. | |
| | ౫౩॥ ప్రదేశాదితి చేన్నాంతర్భావాత్॥ | దేహపరిచ్ఛేదమువలనఁ గర్మఫలవ్యతికరము కలుగదంటివేని, సర్వాత్మలును సర్వశరీరగతములగుటవలన నీదోష మనివార్యము. | (1) పా॥ భాసుండె॥ |

ఓం తత్సత్.

# బ్రహ్మసూత్రార్థసంగ్రహము.

## ద్వితీయాధ్యాయము. చతుర్థపాదము.

కం॥ ప్రాణంబులు సప్తాధిక। మానములై యణువులగుచు మలయును శ్రేష్ఠ।
ప్రాణంబును వాయువ్యము। నాణవమౌ నీయుభయము నాత్మభవంబే॥

కం॥ జ్యోతిః ప్రముఖంబులధి। ష్ఠాతలు తత్త్వాంతర ప్రసక్తేంద్రియసం।
ఘాతమ్మునకీశ్వరుఁడే। భూతవ్యాకరణకర్త బుధులరయంగన్॥

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| ౧॥ ప్రాణోత్పత్త్యధి॥ | ౧॥ తథా ప్రాణాః॥ | (లోకాదులు బ్రహ్మమునుండి యెట్లుపుట్టుచున్నవో) యటులనె ప్రాణములును బుట్టుచున్నవి. | భూతములగు ఖాదులవలె। ప్రతి। భౌతిక మగు ప్రాణ తతియు బ్రహ్మజము జ్ఞా తార్థక జన్మశ్రుతి। కేతీరున గౌణిచెల్లు నిచ్చోఁ జూడన్॥ ౨, ౩, ౪ సూ॥ |
| | ౨॥ గౌణ్యసంభవాత్॥ | జన్మశ్రుతికి గుణవృత్తి సంభవింపకుండుటవలన ప్రాణములు జన్యములు. | |
| | ౩॥ తత్ప్రాక్ఛ్రుతేశ్చ॥ | ఆకాశాదులకంటెఁబూర్వము ప్రాణజ | |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | న్మ శ్రవణ ముండుటవలనను జన్మశ్రుతిముఖ్యార్థబోధకము. | |
| | ౪॥ తత్పూర్వకత్వాద్వాచః॥ | వాక్ప్రాణ మనస్సులకుఁ దేజోబన్నమయత్వముండుటవలనఁ బ్రాణములు బ్రహ్మజన్యములు. | |
| ౨॥ సప్తగత్యధి॥ | ౫॥ సప్తగతేర్విశేషితత్వాచ్చ॥ | సప్తసంఖ్యాప్రతిపాదకశ్రుతివలనను, శిరస్సంబంధ విశేషము కలవగుటవలనను, ప్రాణములు సప్తసంఖ్యాకములు. ఇది పూర్వపక్ష సూత్రము. | సప్తకమే ప్రాణావళి।<br>సప్తగతి విశేషితత్వశబ్దము లనసన్।<br>క్లప్తము లవిపదునొకిఁటఁ।<br>బ్రాప్తించుట హస్తచరణపాయూపస్థల్॥ |
| | ౬॥ హస్తాదయస్తుస్థితేఽతో నైవం॥ | ఈపూర్వపక్షమయుక్తము. హస్తాదులు ప్రాణములే. అవికలిసి ప్రాణములు సప్తాధికసంఖ్యాకములయి యుండఁగా నవి సప్తసంఖ్యాకములే యనఁగిట్టదు. | |

| | | | |
|---|---|---|---|
| | | అర్థాంతరము:—పూర్వపక్షమయుక్తము. హస్తాదులు ప్రాణములే. ఉత్క్రమించు ప్రాణములలో సప్తాధికములకుస్థితియుండఁగా ప్రాణములే దేయని చెప్పఁగిట్టదు. | |
| ౩॥ ప్రాణాణుత్వాధి॥ | ౭॥ అణవశ్చ॥ | ప్రాణములు జన్యములు నేకాదశ సంఖ్యాకములునగుటయే కాక యణు పరిమితములును. | ప్రాణంబులరయ నణుపరి। (లుమా।<br>మాణకములు నాఁగ సౌక్ష్మ్య మానితము<br>లాణుసమానంబులుకా।<br>వానంత్యశ్రుతి యుపాసనార్థము సువ్వే॥ |
| ౪॥ శ్రేష్ఠాధి॥ | ౮॥ శ్రేష్ఠశ్చ॥ | ముఖ్యప్రాణమును బ్రహ్మజన్యమే. | శ్రేష్ఠము ముఖ్యప్రాణము।<br>జ్యేష్ఠంబుసమస్తకరణ చిత్తములను భూ।<br>యిష్ఠముఁ; దత్సకలమునకుఁ।<br>గాష్ఠయు; నిక్కైనబ్రహ్మకార్యంబిదియన్॥ |
| ౫॥ వాయుక్రియాధి॥ | ౯॥ నవాయుక్రియే పృథగుపదేశాత్॥ | వాయువుకంటెను కరణవృత్తులకంటెను ముఖ్యప్రాణమన్యమని శ్రుతి తెలుపుచుం | వాయుక్రియలకు వేఱై। (లుగా।<br>వాయు వికారంబె యగుచుఁ బంచ గతు |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము- | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | | డుటవలన నవి ముఖ్యప్రాణములు కావు. | నాయక్షిప్రభృతులవలె। (త్రై॥ గాయమునన్ బ్రాణమొప్పఁ గరణాన్యం ౯, ౧౦, ౧౧, ౧౨ సూ॥ |
| | ౧౦॥ చక్షు రాదివత్తు తత్సహశిష్ట్యాదిభ్యః॥ | ప్రాణము స్వతంత్రము కాదు. చక్షు రాదులతోఁగూడ నది యుపదేశింపఁబడుటవలన, నదిచక్షురాదులయట్టిదే. | |
| | ౧౧॥ అకరణత్వాచ్చన దోషస్తథాహిదర్శయతి॥ | ప్రాణమునకుఁ గరణత్వము లేకుండుటచేతను (విషయాంతరము ప్రసక్తించునని పూర్వపక్షిచెప్పిన) దోషమునుకలుగుటలేదు; అటులనేకదాశ్రుతిప్రదర్శించుచున్నది. | |
| | ౧౨॥ పంచవృత్తిర్మనోవద్వ్యపదిశ్యతే॥ | మనస్సువలెనె ముఖ్యప్రాణము పంచవృత్తులుకలదని యుపదేశింపఁబడుచున్నది. | |

| | | | |
|---|---|---|---|
| ౬॥ శ్రేష్ఠానుత్వాధి॥ | ౧౩॥ అణుశ్చ॥ | ముఖ్యప్రాణముకూడ ననువే. | ముఖ్యప్రాణంబణుక।<br>ప్రఖ్యాతింగ నెదు నెల్లప్రాణములవలెన్।<br>సఖ్యాతప్రాణాపానా। (దున్॥<br>ద్వ్యాఖ్యన్ సర్వాంగములను వ్యాప్తిన్బొం |
| ౭॥ జ్యోతిరాద్యధిష్ఠానాధి॥ | ౧౪॥ జ్యోతిరాద్యధిష్ఠానంతు తదామననాత్॥ | వాగాదులు స్వశక్తిచేఁ బ్రవర్తింపుచున్నవనువాద మయుక్తము. అవియగ్న్యాదులచే నధిష్ఠితములయి ప్రవర్తింపుచున్నవని శ్రుతి తెలుపుచున్నది. | జ్యోతిఃప్రముఖంబు లధి।<br>ష్ఠాతలు వాగాదికరణ సమితికి; దత్సం।<br>ఘాతస్వామికి భోక్తృత।<br>నీతంబీతనువున; నని నిగమముల నెదున్॥<br>౧౪, ౧౫, ౧౬ సూ॥ |
| | ౧౫॥ ప్రాణవతాశబ్దాత్॥ | జీవునితో నింద్రియములకు సంబంధము కలదని శ్రుతి తెలుపుచున్నది. | |
| | ౧౬॥ తస్యచనిత్యత్వాత్॥ | జీవునకీశరీరమున భోక్తృత్వము నియతమగుటవలన భోక్తృత్వమువానిదే. | |
| ౮॥ ఇంద్రియాధి॥ | ౧౭॥ త ఇంద్రియాణితద్వ్యపదేశాదన్యత్ర | ముఖ్యప్రాణముకంటె వేఱుగ నింద్రియకథనముండుటవలన నేకాదశప్రాణములు | కరణంబులకున్ శ్రేష్ఠే।<br>తరముగ వ్యపదేశముండి ధర్మవిశేష। |

| అధికరణములు. | సూత్రములు. | సంగ్రహ తాత్పర్యము. | అధికరణార్థ కందమాల. |
|---|---|---|---|
| | శ్రేష్ఠాత్॥ | ను, తత్త్వాంతరములగు కరణములు (గాని ముఖ్యప్రాణవృత్తులుకావు.) | స్ఫురణంబుండుటఁ దత్త్వాం। తరములెకాకయివి వృత్తితతిగాఁదగునే॥ ౧౭, ౧౮, ౧౯ సూ॥ |
| | ౧౮॥ భేదశ్రుతేః। | వాగాదులకును ముఖ్యప్రాణమునకును భేదమును దెల్పు శ్రుతియుండుటవలన వాగాదులు తత్త్వాంతరములే. | |
| | ౧౯॥ వైలక్షణ్యాచ్చ॥ | ఇంద్రియములకంటె ముఖ్యప్రాణమునకు విలక్షణ భావముండుటవలనను వాగాదులు తత్త్వాంతరములే. | |
| ౯॥ సంజ్ఞామూర్తిక్లప్త్యధి॥ | ౨౦॥ సంజ్ఞామూర్తిక్లప్తిస్తుత్రివృత్కుర్వత ఉపదేశాత్॥ | "కరవాణి" యనునుత్తమ పురుషోపదేశమువలన నామరూప వ్యాకరణము పరమేశ్వరునకే యుపపన్నమగును (గాని యది జీవకర్తృకముకాదు.) | భాసిల్లఁద్రివృత్కారకు। చేసంజ్ఞామూర్తిక్లప్తి చేయంబడెనా। వాసిగవ్యా "కరవాణి" ప। (స। దాసనోత్తమపురుషము వ్యక్తముసేయు |

| | | |
|---|---|---|
| ౨౧॥ మాంసాదిభౌమం యథాశబ్ద మితరయోశ్చ॥ | మాంసాదికము భూవికారమనఁగా నన్నవికారము. ఇటులనే యప్తేజస్సుల వలనను శ్రుతియందుఁజెప్పఁబడిన రీతిని గార్యోత్పత్తి యగుచున్నది. | మాంసపురీషమనస్సులు।<br>(1) పాంసుజములు; మూత్రరక్తప్రాణంబులు (పా।<br>(2) థోంసములనల జములుమీ।<br>మాంసింపంగ నల యస్థిమజ్జావాకుల్॥ |
| ౨౨॥ వైశేష్యాత్తు తద్వాదస్తద్వాదః॥ | (భూతభౌతికములు త్రివృత్కృతములయినను) అగ్న్యాదివ్యపదేశము స్వభాగవిశేషత్వమువలన నుపపన్నమగుచున్నది. | భౌమాంభస తైజసకణ।<br>భూమవిశేషంబుకతన భూతచయంబుల్।<br>భూమిజలాగ్ని పురస్సర।<br>(3) నామవ్యపదేశ మొందె నైగమరీతిన్॥ |

ఇది ద్వితీయాధ్యాయ చతుర్థపాదము.

ఓం తత్సత్.

(1) భూసంబంధులు= భౌమములు=అన్నజములు.
(2) అంశమునకు రూపాంతరము; అప్సంబంధులు.
(3 పా॥ వ్యాకరణ.